PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ
పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న
నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు
నియోజకవర్గ ఇన్‌చార్జులు,
మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు
8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 125 | 20 గురువారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02


Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఫొటోగ్రాఫర్‌గా మారిన సీఎం చంద్రబాబు..

# అసెంబ్లీలో సందడి



మిగతా 6 లో





- ప్రపంచ ఫొటోగ్రఫీ దినోత్సవం
- సందర్భంగా ఫొటోగ్రాఫర్‌గా మారిన సీఎం
- అసెంబ్లీ ప్రాంగణంలో
- వారి కెమెరాతోనే ఫొటోలు తీసి క్లిక్ అనిపించిన సీఎం
- 'ఎక్స్' ఖాతాలో ఫొటోలు పోస్ట్ చేసి ప్రత్యేక

## ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

- బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి స్వామ్యం కావాలి




హైదరాబాద్,ఆగస్టు 19(ప్రజా సీమ )

అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. ...మిగతా 2 లో...

## ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి..

ఖమ్మం,ఆగస్టు19(ప్రజా సీమ )

గ్రామీణ ప్రజలకు అన్ని సౌకర్యాలు అందుబాటులో ఉండాలనే లక్ష్యంతో ప్రజా ప్రభుత్వం నిరంతరం పనిచేస్తోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి అన్నారు. కోట్లాది రూపాయల నిధులను కేటాయిస్తూ పల్లెల ప్రగతికి ప్రభుత్వం పెద్దపీట వేస్తోందన్నారు. బుధవారం పాలేరు నియోజకవర్గంలో పర్యటనలో భాగంగా కూసుమంచి మండలం క్యాంప్ కార్యాలయంలో అర్హులైన 12 మంది దివ్యాంగులకు వందశాతం సబ్సిడీపై మూడు చక్రాల మోటార్ వాహనాలను పంపిణీ చేయడం జరిగింది. అనంతరం ఖమ్మం రూరల్ మండలం పల్లెగూడెంలో రూ. 20లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయతీ కార్యాలయ భవనాన్ని ప్రారంభించి అనంతరం ఏర్పాటు చేసిన సభలో పాల్గొన్నాను.

...మిగతా 2 లో...

## టేబుల్‌పై డిఎంకె అవినీతి ఫైల్స్

- వాటిని అప్పడే తెరిచేలా చేయకండి
- తమిళనాడు అసెంబ్లీలో సిఎం విజయ్ సంచలన వ్యాఖ్యలు

చెన్నై,ఆగస్ట్19(ప్రజా సీమ ): ముఖ్యమంత్రి జోసెఫ్ విజయ్ తమిళ నాడు అసెంబ్లీలో సంచలన



...మిగతా 2 లో...

## కుమార్తె పొలిటికల్ ఎంట్రీపై కీలక ప్రకటన చేసిన బొత్స సత్యనారాయణ

### స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కూతురు పోటీ చేస్తుందన్న బొత్స

జిల్లా పరిషత్ ఎన్నికల్లో బరిలోకి దింపుతామని వెల్లడిఅసెంబ్లీలో కూటమి ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా మంత్రి బొత్స సత్యనారాయణ కీలక ప్రకటన చేశారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో తన కుమార్తె పోటీ చేస్తుందని ఆయన వెల్లడించారు. జిల్లా పరిషత్ ఎన్నికల్లో అనూషను బరిలోకి దించుతున్నట్లు స్పష్టం చేశారు.



## మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని కలిసిన బత్తల సుబ్బరాయుడు యాదవ్

ఖాజీపేట (ప్రజా సీమ )

తాడేపల్లి క్యాంప్ కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ అధినేత, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని, వైఎస్సార్‌సీపీ రీజనల్ కోఆర్డినేటర్ సజ్జల రామకృష్ణారెడ్డిని వైఎస్సార్‌సీపీ జిల్లా బీసీ సెల్ కార్యదర్శి బత్తల సుబ్బరాయుడు యాదవ్ కలిశారు. ఈ సందర్భంగా కడప జిల్లాలో జరుగుతున్న ప్రస్తుత రాజకీయ పరిణామాలపై వారితో చర్చించారు. జిల్లాలో పార్టీ పరిస్థితి, కార్యకర్తల సమస్యలు, పార్టీ బలోపేతానికి తీసుకోవాల్సిన చర్యలపై చర్చించినట్లు తెలిపారు.



## జగన్‌ను కలిసిన వంగా గీత

పిఠాపురం (ప్రజా సీమ )

వైఎస్సార్‌సీపీ అధ్యక్షుడు, మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని పిఠాపురం నియోజకవర్గ వైఎస్సార్‌సీపీ ఇన్‌చార్జ్, రాష్ట్ర పీఏసీ సభ్యురాలు వంగా గీతా విశ్వనాథ్ బుధవారం తాడేపల్లిలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఈ సందర్భంగా పిఠాపురం నియోజకవర్గంలో నెలకొన్న తాజా పరిస్థితులు, ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు, పార్టీ కార్యక్రమాలు తదితర అంశాలను ఆమె జగన్‌మోహన్‌రెడ్డి దృష్టికి తీసుకెళ్లి వివరించారు. నియోజకవర్గంలో పార్టీ పరిస్థితిపై కూడా ఇరువురు చర్చించినట్లు సమాచారం. పార్టీని మరింత బలోపేతం చేయడం, కార్యకర్తలకు అందుబాటులో ఉంటూ ప్రజా సమస్యలపై నిరంతరం పోరాడటం వంటి అంశాలపై కూడా చర్చ జరిగినట్లు తెలుస్తోంది. నియోజకవర్గంలో పార్టీ కార్యక్రమాలను మరింత విస్తృతంగా నిర్వహించేందుకు తీసుకోవాల్సిన చర్యలపై వంగా గీతకు జగన్ దిశానిర్దేశం చేసినట్లు పార్టీ వర్గాలు తెలిపాయి.



## ప్రతి రైతుకు సకాలంలో రుణాలు అందాలి

### బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లగలగాలి
### వారి ఆదాయం పెంచడంలో భాగస్వామ్యం కావాలి
### బ్యాంకర్ల సమావేశంలో డిప్యూటి సిఎం భట్టి సూచన

హైదరాబాద్,ఆగస్టు 19(ప్రజా సీమ )




అర్హత ఉన్న ప్రతి రైతుకూ సకాలంలో రుణాలు అందేలా బ్యాంకులే రైతుల వద్దకు వెళ్లాలని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క బ్యాంకర్లకు సూచించారు. రుణాలు ఇవ్వడమే కాకుండా రైతుల ఆదాయం పెంచడమే లక్ష్యంగా పనిచేయాలని స్పష్టం చేశారు. స్టేట్ లెవల్ బ్యాంకర్స్ సమావేశంలో ఈ మేరకు కీలక సూచనలు చేశారు. వ్యవసాయ రంగానికి 2026 జూన్ వరకూ రూ.52,337 కోట్ల రుణాలు అందించినట్లు తెలిపారు. డెయిరీ, మత్స్య, ఉద్యాన, పామాయిల్, ఫుడ్ ప్రాసెసింగ్ రంగాలకు మరింతగా రుణాలు పెంచాలని ఆదేశించారు. రుణం చెల్లించలేని రైతుల ఆదాయం ఎందుకు తగ్గిందో విశ్లేషించి, సమస్యలకు పరిష్కారాలు చూపాలని బ్యాంకర్లకు సూచించారు.

## మండలిలో గళం బలంగా వినిపించాలి..

### వర్ల రామయ్యతో మంత్రి లోకేశ్

గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీగా ఎన్నికైన వర్ల రామయ్యమంత్రి నారా లోకేశ్‌ను మర్యాదపూర్వకంగా కలిసిన రామయ్య ఎమ్మెల్సీగా అవకాశం కల్పించినందుకు లోకేశ్‌కు కృతజ్ఞతలు కూటమి విజయాలను మండలిలో వినిపించాలని సూచించిన మంత్రిటీడీపీ సీనియర్ నేత వర్ల రామయ్య గవర్నర్ కోటాలో శాసనమండలి సభ్యుడిగా (ఎమ్మెల్సీ) ఎన్నికైన సందర్భంగా రాష్ట్ర ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేశ్ ఆయనకు శుభాకాంక్షలు తెలిపారు.





## దివ్యాంగులకు ట్రై సైకిళ్ల పంపిణీ

ఖమ్మం,ఆగస్ట్19(ప్రజా సీమ ):

దివ్యాంగుల సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా అండగా ఉంటోందని మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి తెలిపారు. కూసుమంచి క్యాంపు కార్యాలయంలో బుధవారం అర్హులైన 12 మంది లబ్ధిదారులకు వందశాతం సబ్సిడీపై త్రీ వీలర్ (ట్రై మోటార్) సైకిళ్లను ఆయన పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఫలాలు అందిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా సంక్షేమ శాఖ అధికారిణి ప్రమీల, ఆర్డీవో ఎన్.శ్రీనివాస్, స్థానిక నాయకులు పాల్గొన్నారు.



ప్రజాసీమ

# సీఎం చంద్రబాబు నాయుడుని కలిసిన బీదం గురునాథ్ యాదవ్





- స్వయంగా పరిచయం చేసిన ఎమ్మెల్యే షాజహాన్ బాషా

మదనపల్లె (ప్రజా సీమ) :

ఏపీ ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడుని మదనపల్లి నియోజకవర్గం ,పొన్నీటిపాళ్యం పంచాయతీకి చెందిన తెలుగుదేశం యువ నాయకుడు బీదం గురునాథ్ యాదవ్ బుధవారం మర్యాదపూర్వకంగా కలిశారు.ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా నేరుగా పరిచయం చేసి పార్టీ బలోపేతానికి చేస్తున్న కార్యక్రమాలను వివరించగా ముఖ్యమంత్రి గురునాథ్ యాదవ్ ను ప్రత్యేకంగా ప్రశంసించారు .ఈ సందర్భంగా గురునాథ్ యాదవ్ మాట్లాడుతూ కార్యకర్తలకు కష్టమంటే ఆ కష్టాన్ని తీర్చడానికి ముందుండే ఏకైక నాయకుడు మదనపల్లి ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా అని తెలిపారు.అదేవిధంగా పొన్నీటిపాళ్యం పంచాయతీ అభివృద్ధికై నిధులు మంజూరుకు ముఖ్యమంత్రి వద్ద నుండి హామీ ఇప్పించారని కొనియాడారు. ఇందులో భాగంగా సిటిఎం టిడిపి గ్రామఅధ్యక్షుడు నాగేంద్ర,వేంపల్లి టిడిపి సీనియర్ కార్యకర్త నల్లప్ప కుటుంబ ఆరోగ్య పరిస్థితుల దృష్ట్యా వారికి కుటుంబాలకి అండగా నిలవాలనే ఉద్దేశ్యంతో నారా చంద్రబాబు నాయుడుని మర్యాదపూర్వకంగా కలిసి విజ్ఞప్తి చేశామన్నారు.కార్యకర్తల కష్టాన్ని చూసి వెంటనే సీఎం కూడా సీఎంఆర్ఎఫ్ ఫార్వర్డ్ చేయడం జరిగిందని వెల్లడించారు.బాధితులు మాట్లాడుతూ మా కుటుంబ కష్టాలను చూసి నేరుగా ముఖ్యమంత్రి దగ్గరికి తీసుకెళ్లి సీఎం సహాయ నిధి అందేవిధంగా చొరవ చూపిన శాసనసభ్యులు షాజహాన్ బాషా,బీదం గురునాథ్ యాదవ్ లకి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని పేర్కొన్నారు.

# సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం

మొదటిపేజీ తరువాయి

పార్టీ బలోపేతానికి ప్రత్యేక కృషి చేస్తున్న డీసీసీ అధ్యక్షులు ఏలే మల్లికార్జున్ జిల్లాలో పార్టీని మరింత పటిష్టం చేసేందుకు చేపట్టాల్సిన కార్యక్రమాలపై తన అభిప్రాయాలను వెల్లడించారు. నాయకులు, కార్యకర్తలు సమన్వయంతో పనిచేస్తూ కాంగ్రెస్ పార్టీని క్షేత్రస్థాయిలో మరింత బలోపేతం చేయాలని పిలుపునిచ్చారు. ఈ సమావేశంలో రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు మహమ్మద్ షబ్బీర్ అలీ, ఎల్లారెడ్డి నియోజకవర్గ ఎమ్మెల్యే మదన్మోహన్ రావు, జహీరాబాద్ పార్లమెంట్ సభ్యులు సురేష్ కుమార్ షెట్కర్, నిజామాబాద్ కార్పొరేషన్ అర్బన్ డిసిసి అధ్యక్షులు బొబ్బిలి రామకృష్ణ, కామారెడ్డి జిల్లా మాజీ డిసిసి అధ్యక్షులు కైలాస్ శ్రీనివాస్, పీఏసీ సభ్యులు, డీసీసీ నాయకులు, మండల అధ్యక్షులు, ప్రజాప్రతినిధులు, యువజన కాంగ్రెస్ నాయకులు పాల్గొన్నారు. కాంగ్రెస్ పార్టీ సంస్థాగత బలోపేతం, సమిష్టి నాయకత్వం, ప్రజలతో మమేకమే లక్ష్యంగా ఈ సమావేశం విజయవంతంగా ముగిసింది.

# లక్ష్మీపురంలో రైతులకు ఎల్.ఆర్.ఏ ఆధ్వర్యంలో శిక్షణ కార్యక్రమం

(ప్రజా సీమ )

.ల్యాండ్ మార్క్ రీజన్ అగ్రి (ఎల్.ఆర్.ఏ) ప్రాజెక్ట్ ఆధ్వర్యంలో శనివారం లక్ష్మీపురం గ్రామంలో రైతులకు అవగాహన శిక్షణ కార్యక్రమం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఎల్.ఆర్.ఏ ప్రాజెక్ట్ ఫీల్డ్ ఆఫీసర్ ఎస్. రాజశేఖర్ మాట్లాడుతూ పత్తి సాగులో అంతర పంటల ప్రాముఖ్యత, సహజ కషాయాల తయారీ, వినియోగం గురించి వివరించారు. భూసార పరీక్షల ఆధారంగా మాత్రమే ఎరువులు వేయాలని, 4ఆర్ పద్ధతులను పాటించాలని సూచించారు. పత్తి పంటలో 45 రోజుల వరకు ఎలాంటి పురుగు మందులు పిచికారీ చేయవద్దని, అత్యంత విషపూరితమైన పురుగు మందులను అసలు వాడవద్దని రైతులకు స్పష్టం చేశారు. అదే సమయంలో వ్యవసాయంతో పాటు ఆగ్రోఫారెస్ట్రీ ప్లాంటేషన్ చేపట్టాలని పిలుపునిచ్చారు. కూలీల ఆరోగ్య భద్రతపై అవగాహన కల్పిస్తూ, పురుగు మందులు పిచికారీ చేసే సమయంలో తప్పనిసరిగా పి.పి.ఇ కిట్ ధరించాలని, ఇంటి వద్దగానీ, చేను వద్దగానీ ప్రథమ చికిత్స పెట్టె అందుబాటులో ఉంచుకోవాలని సూచించారు. అలాగే కూలీల వివరాలను రికార్డు చేయాలని రైతులకు తెలిపారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ చెరుకు తోట సురేష్, ఫీల్డ్ ఆఫీసర్లు సి.హెచ్. మహేష్, ప్రశాంత్ రాజు తో పాటు గ్రామ రైతులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.



# సమాజాన్ని జాగృత పరిచేవాడు జర్నలిస్ట్

శ్రీ రాజరాజేశ్వర ప్రభుత్వ ఆర్ట్స్ అండ్ సైన్స్ డిగ్రీ కళాశాల (స్వ) కరీంనగర్ లో నేడు 28 వ బ్యాచ్ జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ వీడ్కోలు కార్యక్రమం, సర్టిఫికెట్స్ ప్రదానోత్సవం ఘనంగా జరిగింది.ఈ కార్యక్రమాన్ని కళాశాల వైస్ ప్రిన్సిపాల్స్ శ్రీ టి. రాజయ్య గారు ప్రారంభించారు. వారు మాట్లాడుతూ జర్నలిజం అనేది నిస్వార్థ వృత్తి అని, దానిని ఎంతో నిబద్ధతతో నిర్వహించాలని, జర్నలిస్టుకు భాషా పరిజ్ఞానం చాలా అవసరం అన్నారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన సీనియర్ జర్నలిస్ట్ కొయ్యడ చంద్రశేఖర్ గారు మాట్లాడుతూ జర్నలిజం అనేది లాభాపేక్ష లేని వృత్తి అని, మానవత్వంతో ప్రవర్తిస్తూ నిరంతరం తనను తాను అభివృద్ధి చేసుకుంటూ వెళ్లేవాడు ఈ రంగంలో నిలదొక్కుకుంటాడని చెప్పారు. కళాశాల ఐక్యూఏసి ఇంచార్జ్ డా. హర్జ్యోత్ కౌర్ గారు మాట్లాడుతూ ఆదర్శనీయమైన జర్నలిస్ట్ వల్ల దేశం అభివృద్ధి చెందుతుంది అని అన్నారు. తెలుగు విభాగం అధ్యక్షులు, కోర్స్ కో ఆర్డినేటర్ డా. బూర్ల చంద్రశేఖర్ మాట్లాడుతూ జర్నలిజం సర్టిఫికెట్ కోర్స్ ద్వారా విద్యార్థులకు భాష, రచనా నైపుణ్యాలను పెంపొందిస్తున్నామన్నారు. భాషా నిపుణత జర్నలిస్టుకు అత్యంత ప్రాధాన్యం అన్నారు. అనంతరం ముఖ్య అతిథులు, వైస్ ప్రిన్సిపాల్స్ వారి చేతుల మీదుగా విద్యార్థులకు సర్టిఫికెట్లు అందించారు.ఈ కార్యక్రమంలో తెలుగు విభాగ అధ్యాపకులు బూర్ల వేంకటేశ్వర్లు, డా. డి. ప్రకాష్, డా.పాత అశోక్. డా. పి. చైతన్య, డా. టి. భోజన్న, పి.శంకర్ మరియు విద్యార్థులు పాల్గొన్నారు.




# ఏక్లాస్‌పూర్‌లో ఎయిడ్స్ నివారణ పై అవగాహన సదస్సు

(ప్రజా సీమ )

మంథని మండలం, ఏక్లాస్‌పూర్ గ్రామంలో పల్లె దవాఖాన వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో బుధవారం హెచ్ఐవీ,ఎయిడ్స్ నివారణ పై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా ఎంఎల్‌హెచ్‌పీ డి జ్యోతి మాట్లాడుతూ హెచ్ఐవీని ప్రారంభ దశలోనే గుర్తించి, వైద్యుల సూచనల మేరకు చికిత్స తీసుకుంటే ఆరోగ్యంగా జీవించవచ్చని తెలిపారు. హెచ్ఐవీ ఉందో లేదో తెలుసుకోవడానికి రక్త పరీక్ష చేయించుకోవాలని సూచించారు. హెచ్ఐవీ, ఎయిడ్స్ ఎలా సంక్రమిస్తాయి, వాటి లక్షణాలు ఏమిటి, వ్యాధిని ఎలా అరికట్టాలి అనే అంశాలపై ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో హెచ్ఈఓ ఎం. శ్రీనివాస్, హెల్త్ సూపర్‌వైజర్ ఉమాదేవి, ఐసీటీసీ కౌన్సిలర్ సత్యానందం, కమ్యూనిటీ కోఆర్డినేటర్ రాజేశ్వరి, ల్యాబ్ టెక్నీషియన్ సుకుమార్, ఏఎన్ఎం స్వప్న, ఆశా వర్కర్లు రజిత, రాజేశ్వరి, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.



# మంథని బాలికల ఉన్నత పాఠశాలలో హెడ్ బాయ్, హెడ్ గర్ల్ పదవులకు ఎన్నికలు

## -హెడ్ బాయ్ గా చక్రధర్, హెడ్ గర్ల్ గా తేజస్విని ఎన్నిక

(ప్రజా సీమ ):

మంథని పట్టణంలోని జిల్లా పరిషత్ బాలికల ఉన్నత పాఠశాల లో 2026-27 విద్యా సంవత్సరానికి గాను విద్యార్థిని విద్యార్థులకు స్కూల్ పీపుల్ లీడర్ ఎలక్షన్స్ లో భాగంగా హెడ్ బాయ్ హెడ్ గర్ల్ అసిస్టెంట్ హెడ్ బాయ్ అసిస్టెంట్ హెడ్ గర్ల్ పదవులకు ఎన్నికలు నిర్వహించడం జరిగినది ఈ ఎన్నికలలో 26 మంది విద్యార్థులు పోటీ పడగా 241 మంది విద్యార్థులు తమ ఓటు హక్కును వినియోగించుకున్నారు. ఉత్కంఠ భరితంగా సాగిన ఎన్నికలలో హెడ్ బాయ్ గా చక్రధర్, హెడ్ గర్ల్ గా తేజస్విని, అసిస్టెంట్ హెడ్ బాయ్ గా అచ్యుత్ గోపాల్ అసిస్టెంట్ హెడ్ గర్ల్ గా సాయి దివ్య మనస్విని ఎన్నుకోబడ్డారు. ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులచే స్కూల్ పీపుల్ లీడర్స్ గా ప్రమాణస్వీకారం చేయించడం అయినది. ఎన్నికైన విద్యార్థిని విద్యార్థులకు పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు సుధాడి సుమలత శుభాకాంక్షలు తెలియజేశారు. అనంతరం ఆమె మాట్లాడుతూ ప్రజాస్వామ్యంలో ఎన్నికల ప్రక్రియ ఎలా ఉంటుందో తెలియజేయడానికి పాఠశాలలో మోడల్ ఎలక్షన్స్ నిర్వహించినట్టు తెలియజేశారు దీనివల్ల విద్యార్థులలో ఎన్నికలు, ఫలితాలు , నాయకత్వ లక్షణాలపై అవగాహన పెరిగి రేపటి బాధ్యతాయుత భావిభారత పౌరులుగా ఎదుగుతారని తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయినీ ఉపాధ్యాయులు పాల్గొన్నారు




# వచ్చే ఎన్నికల్లో 117 సీట్లు మావే...

మొదటిపేజీ తరువాయి

మొదటిపేజీ తరువాయి

ఈ సందర్భంగా గత బీఆర్ఎస్ ప్రభుత్వంపై రేవంత్ రెడ్డి విమర్శలు గుప్పించారు. కేసీఆర్ ప్రభుత్వం గేదెలు, గొర్రెల పెంపకం వంటి కులవృత్తులను ప్రోత్సహించినట్టే చేసి, వారి పిల్లల చదువులను పూర్తిగా విస్మరించిందని ఆరోపించారు. తమ ఇందిరమ్మ పాలనలో బహుజనుల పిల్లలు చదువుకుని డాక్టర్లు, లాయర్లు, ఐఏఎస్ అధికారులు కావాలని ప్రోత్సహిస్తున్నామని, ఇదే నిజమైన సామాజిక న్యాయమని పేర్కొన్నారు. కేసీఆర్ చేసింది కుటుంబ న్యాయం అయితే, తాను చేస్తోంది సామాజిక న్యాయం అని వ్యాఖ్యానించారు.బీఆర్ఎస్ నేత హరీశ్ రావుపై సీఎం రేవంత్ సంచలన ఆరోపణలు చేశారు. రాష్ట్రానికి కరవు రావాలని, రైతులు నష్టపోవాలని హరీశ్ రావు కర్ణాటక, తమిళనాడు వెళ్లి క్షుద్ర పూజలు చేస్తున్నారని విమర్శించారు. "క్షుద్ర పూజలు చేసే వారిని చెట్లకు కట్టేసి కొట్టాలి" అని ఆయన తీవ్రంగా వ్యాఖ్యానించారు. వచ్చే ఎన్నికల్లో కాంగ్రెస్ 117 సీట్లు గెలిచి మళ్లీ అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేస్తూ, గౌడ కులస్తులు తమకు పూర్తి మద్దతు ఇవ్వాలని విజ్ఞప్తి చేశారు.

# టేబుల్‌పై డీఎంకె అవినీతి ఫైల్స్

మొదటిపేజీ తరువాయి

గత డీఎంకే ప్రభుత్వంలో మూడు శాఖల్లో జరిగిన అవినీతికి సంబంధించిన వివరాలు తన దగ్గర ఉన్నాయన్నారు. డీఎంకే నేతల అవినీతికి సంబంధించిన రెండు ఫైల్స్ తన టేబుల్‌పైనే ఉన్నాయని.. సమయం వచ్చినప్పుడు ఆ ఫైల్స్ తెరుస్తానని స్పష్టం చేశారు. తనను బలవంతం చేసి.. వాటిని ఇప్పుడే తెరిచేలా చేయొద్దని డీఎంకే నేతలకు వార్నింగ్ ఇచ్చారు. డీఎంకే ప్రభుత్వ హయాంలో రోడ్ల నిర్మాణ పనుల్లో చోటుచేసుకున్న అవకతవకలపై బుధవారం తమిళనాడు అసెంబ్లీలో చర్చ జరిగింది. చర్చ సందర్భంగా అధికార టీవీకే, ప్రతిపక్ష డీఎంకే సభ్యుల మధ్య వాగ్వివాదం చోటుచేసుకుంది. ఈ నేపథ్యంలోనే ముఖ్యమంత్రి విజయ్ డీఎంకే పార్టీ సభ్యులపై ఆగ్రహం వ్యక్తం చేశారు. అసెంబ్లీలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రజలకు ఎప్పుడు.. ఏం చెప్పాలో నాకు తెలుసు. అందుకే ప్రజలు మాపై నమ్మకంతో ఈ స్థానంలో కూర్చోబెట్టారు. ఉప ఎన్నికల సమయంలో నేను మాట్లాడతాను. ప్రజలకు కొంత మంచి జరగనివ్వండి' అని అన్నారు.

# కేంద్ర ప్రభుత్వంపై ఖర్గే తీవ్ర విమర్శలు..

మొదటిపేజీ తరువాయి

దేశంలో ఉన్నత విద్య సామాన్యులకు భారంగా మారుతోందని, ప్రముఖ విద్యాసంస్థలన్నీ క్రమంగా ఆర్ఎస్ఎస్ వ్యక్తుల చేతుల్లోకి వెళ్తున్నాయని ఆయన ఆరోపించారు. చదువు పూర్తయిన తర్వాత ఉద్యోగాల కోసం ఎదురుచూస్తున్న యువతకు పేపర్ లీకేజీలు, రిక్రూట్‌మెంట్ పరీక్షల కుంభకోణాలే స్వాగతం పలుకుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. కేంద్ర ప్రభుత్వ నిరంకుశ, నిర్లక్ష్య వైఖరి వల్ల యువత రోడ్లపైకి వచ్చి నిరసనలు తెలపాల్సిన దుస్థితి ఏర్పడిందని దుయ్యబట్టారు.పార్లమెంట్ సమావేశాల్లో ప్రధాని మోడీ, హోంమంత్రి అమిత్ షా యువత లేవనెత్తిన అసలైన సమస్యలకు సమాధానం చెప్పకుండా తప్పించుకున్నారని ఖర్గే విమర్శించారు. యువత భవిష్యత్తు కోసం కాంగ్రెస్ పార్టీ 'విద్య నుంచి ఉపాధి వరకు రోడ్‌మ్యాప్'ను రూపొందించాల్సి ఉందన్నారు. అలాగే అయోధ్య రామాలయం విరాళాల చోరీ వివాదంపై స్పందిస్తూ, నిధుల గోల్‌మాల్‌పై నిష్పాక్షిక విచారణ జరిపించి బాధ్యులను జవాబుదారీ చేయాలని డిమాండ్ చేశారు.

# కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయాలు

మొదటిపేజీ తరువాయి

వీటిలో నాలుగు రైల్వే బహుళ మార్గాల ప్రాజెక్టులు కాగా, మరొకటి బిహార్‌లో రహదారి ప్రాజెక్టు. కేంద్ర కేబినెట్ ఆమోదించిన నాలుగు రైల్వే ప్రాజెక్టుల మొత్తం వ్యయం సుమారు రూ.9,450 కోట్లు. ఇవి నాలుగు రాష్ట్రాల్లో రైల్వే మార్గాల సామర్థ్యాన్ని పెంచడంతో పాటు రద్దీని తగ్గించేందుకు ఉద్దేశించినవి. ముఖ్యంగా గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లకు కేబినెట్ ఆమోదం తెలిపింది. రూ.2,229 కోట్లతో గూడూరు-గుమ్మిడిపుండి 3, 4వ లైన్లు ఏర్పాటు చేయనున్నారు. అలాగే ఖరగ్‌పూర్-భద్రక్ 4వ లైన్‌కు రూ.3,352 కోట్లు, భద్రక్-హరిదాస్‌పూర్ 4వ లైన్‌కు రూ.1,583 కోట్లు, కటక్-పారాదీప్ 3, 4వ లైన్లకు రూ.2,286 కోట్లు కేటాయించార. రైల్వే ప్రాజెక్టులు పూర్తయితే సరుకు రవాణా సామర్థ్యం గణనీయంగా పెరగనుంది. మొత్తం మీద సుమారు 1.3 కోట్ల టన్నుల అదనపు సరుకు రవాణా సామర్థ్యం అందుబాటులోకి వస్తుందని అంచనా వేస్తున్నారు. ప్రయాణికుల రైళ్ల రాకపోకలు కూడా మరింత సులభతరం కానున్నాయి. లాగే బిహార్‌లోని ముజఫర్ పూర్-సీతామర్హి-సోన్‌బర్సా హైవే నిర్మాణానికి కూడా కాబినెట్ నుంచి ఆమోదం లభించింది. నాలుగు లైన్లతో నిర్మించే ఈ హైవేకు రూ.3,591 కోట్లు కేటాయించారు. ఈ రహదారి బిహార్ ప్రాంతాలకు మెరుగైన అనుసంధానాన్ని కల్పించడంతో పాటు నేపాల్ సరిహద్దు వైపు రవాణా సౌకర్యాలను బలోపేతం చేయనుంది.

# ప్రతి గ్రామం అభివృద్ధి చెందాలి..

మొదటిపేజీ తరువాయి

రూ. 61.76 కోట్లతో ప్లలెగూడెంలో సీసీ, బీటీ రోడ్ల తో పాటు వివిధ అభివృద్ధి పనులు శరవేగంగా జరుగుతున్నాయి. పల్లెగూడెంలో ప్రభుత్వ మరియు అసైన్డ్ భూములను ఆక్రమించిన వారి నుంచి వెంటనే స్వాధీనం చేసుకుని, గ్రామంలోని అర్హులైన నిరుపేద కుటుంబాలకు ఇళ్ల స్థలాలుగా కేటాయించాలి. ప్రభుత్వ భూముల ఆక్రమణలపై క్షేత్రస్థాయిలో సమగ్ర విచారణ జరిపి, వెంటనే ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకోవాలని జిల్లా కలెక్టర్‌ను ఆదేశించడం జరిగింది. అదేవిధంగా గ్రామస్థుల విజ్ఞప్తి మేరకు రూ.12 లక్షల నూతన అంగన్‌వాడీ భవనాన్ని కూడా తక్షణమే మంజూరు చేయడం జరిగింది. ఈ సందర్భంగా సభలో పింఛన్లు కావాలని అడిగిన మహిళలకు నెల 31వ తేదీలోగా అర్హులైన వయోవృద్ధులు, వితంతువులు, ఒంటరి మహిళలు పింఛన్ల కోసం దరఖాస్తు చేసుకోవాలని అర్హులైన ప్రతి ఒక్కరికీ పింఛన్లు అందేలా చూస్తానని హామీ ఇవ్వడం జరిగింది.



ప్రజాసీమ

# పిఠాపురం మహారాజు సేవా స్ఫూర్తి చిరస్మరణీయం

## పవన్ కళ్యాణ్ ఆలోచనలకు అనుగుణంగా ఆకలి లేని పిఠాపురం నిర్మాణమే లక్ష్యం

పిఠాపురం, (ప్రజా సీమ )

పిఠాపురం మహారాజు అందించిన సేవలు నేటి తరానికి స్ఫూర్తిదాయకమని కాకినాడ జిల్లా జనసేన పార్టీ అధ్యక్షులు, డీసీసీబీ చైర్మన్ తుమ్మల రామస్వామి బాబు అన్నారు. పిఠాపురం శ్రీ సంస్థాన సత్రం ఆధ్వర్యంలో, దేవాదాయ శాఖ సహకారంతో పిఠాపురం ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయ కార్యక్రమాన్ని బుధవారం ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని పిఠాపురం పైన్ కమిటీ సభ్యులు, తుమ్మల రామస్వామి బాబు, ఓదూరి కిషోర్, పిఠాపురం రాజవంశ వారసులు రాజారావు వెంకట మహిపతి రామరత్నరావు బహుదూర్ తదితరులు ప్రారంభించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రాంగణంలో జరిగిన సభలో తుమ్మల రామస్వామి బాబు మాట్లాడుతూ పిఠాపురం మహారాజు విద్య, వైద్యం, అన్నదానం, సామాజిక సేవా రంగాల్లో చేసిన సేవలు చిరస్మరణీయమని అన్నారు. ఆయన సేవా స్ఫూర్తితోనే అనేక విద్యాసంస్థల ద్వారా విద్యార్థులకు విద్యావకాశాలు కల్పించి వారి భవిష్యత్తుకు బాటలు వేస్తున్నామని తెలిపారు. రాజారావు వెంకట మహిపతి రామరత్నరావు బహుదూర్ మాట్లాడుతూ పిఠాపురం మహారాజు సేవా స్ఫూర్తికి ప్రతిరూపంగా నేటి తరంలో దాతృత్వానికి మారుపేరుగా జనసేన పార్టీ అధినేత, రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, పిఠాపురం ఎమ్మెల్యే కొణిదెల పవన్ కళ్యాణ్ నిలుస్తున్నారని అన్నారు. ప్రజా సేవను కేవలం రాజకీయ బాధ్యతగా కాకుండా సామాజిక బాధ్యతగా పవన్ కళ్యాణ్ భావిస్తున్నారని పేర్కొన్నారు. పిఠాపురం నియోజకవర్గంలో ఎవరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో డొక్కా సీతమ్మ స్ఫూర్తిని ముందుకు తీసుకెళ్లేలా అనేక అన్నదాన కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. పేదలు, విద్యార్థులు, కార్మికులు, సామాన్య ప్రజలకు అండగా నిలిచేలా సేవా కార్యక్రమాలను మరింత విస్తృతం చేయాల్సిన అవసరం ఉందన్నారు. పిఠాపురం అభివృద్ధికి పవన్ కళ్యాణ్ ప్రత్యేక ప్రాధాన్యత ఇస్తున్నారని పలువురు పేర్కొన్నారు. విద్య, తాగునీరు, రహదారులు, పారిశుద్ధ్యం, పర్యాటక అభివృద్ధి తదితర రంగాల్లో ప్రజల అవసరాలకు అనుగుణంగా చర్యలు చేపడుతున్నారని తెలిపారు. అభివృద్ధితో పాటు మానవత్వం, సేవాభావం, దాతృత్వం కలిసినప్పుడే సమగ్ర అభివృద్ధి సాధ్యమవుతుందని అన్నారు. పిఠాపురం మహారాజు సేవా వారసత్వాన్ని కొనసాగిస్తూ, పవన్ కళ్యాణ్ సేవా ఆలోచనలను ముందుకు తీసుకెళ్లడం ప్రతి ఒక్కరి బాధ్యత అని తుమ్మల రామస్వామి బాబు పిలుపునిచ్చారు. విద్యార్థులకు ఉచిత భోజన సదుపాయం కల్పిస్తున్న శ్రీ సంస్థాన సత్రం నిర్వాహకులను అభినందించారు. పిఠాపురం నియోజకవర్గంలో ఏ ఒక్కరూ ఆకలితో ఉండకూడదనే లక్ష్యంతో అందరూ కలిసి ముందుకు సాగాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పిఠాపురం జిల్లా పరిషత్ వైస్ చైర్మన్ బుర్ర అనిబాబు, జనసేన పార్టీ టౌన్ ఇంచార్జ్ డాక్టర్ చిక్కాల వరలక్ష్మి, మార్కెట్ కమిటీ చైర్మన్ వాకపల్లి దేవి సూర్యప్రకాష్, ఏపీ స్టేట్ కార్పొరేషన్ డైరెక్టర్లు పెంకే జగదీష్, దానం లాజర్ బాబు, మొగిలి అప్పారావు, కంచర్ల భవాని శంకర్, పిఠాపురం జనసేన నాయకులు రావుల రమణారావు, చంద్రశేఖర్, సూరంపూడి లక్ష్మీపతి, పల్నాటి మధుబాబు, బీజేపీ నాయకులు, ప్రభుత్వ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపల్ కొంపల్లి మాణిక్యాలరావు, కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# లిపోసార్కోమాతో బాధపడుతున్న నిరుపేద కుటుంబానికి జనతా ఫౌండేషన్ ఆర్థిక సాయం

పిఠాపురం: (ప్రజా సీమ)

లిపోసార్కోమా సంబంధిత తీవ్ర అనారోగ్యంతో బాధపడుతూ, ఆర్థిక ఇబ్బందులతో సతమతమవుతున్న నిరుపేద కుటుంబానికి జనతా ఫౌండేషన్ అండగా నిలిచింది. బాధిత కుటుంబానికి ఫౌండేషన్ తరఫున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేసింది. పిఠాపురం టౌన్‌లోని కత్తులగూడెం గ్రామానికి చెందిన గోకివాడ రాంబాబు వృత్తిరీత్యా రిక్షా కార్మికుడు. రిక్షా నడుపుతూ భార్యాపిల్లలను పోషించుకుంటున్న ఆయన గత కొంతకాలంగా లిపోసార్కోమా సంబంధిత తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్నారు. వ్యాధి తీవ్రత కారణగా పనికి వెళ్లలేకపోవడంతో కుటుంబానికి ఆదాయం పూర్తిగా నిలిచిపోయింది. కనీసం ఇంటి అద్దె చెల్లించలేని పరిస్థితిలో కుటుంబం తీవ్ర ఆర్థిక ఇబ్బందులను ఎదుర్కొంటోంది. ఈ విషయాన్ని స్థానికుడు తమ్ముడు లోకేష్ జనతా ఫౌండేషన్ దృష్టికి తీసుకెళ్లారు. విషయం తెలుసుకున్న ఫౌండేషన్ అధినేత జమ్మూ వెంటనే స్పందించి బాధితుని నివాసానికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించారు. బాధిత కుటుంబానికి ధైర్యం చెప్పి, ఫౌండేషన్ తరఫున రూ.10,000 ఆర్థిక సహాయాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మాట్లాడుతూ, ఆపదలో ఉన్న పేద కుటుంబాలకు అండగా నిలవడం, మానవత్వంతో సహాయం అందించడం జనతా ఫౌండేషన్ ప్రధాన లక్ష్యమని తెలిపారు. సేవా కార్యక్రమాలకు సహకరిస్తున్న ఫౌండేషన్ సభ్యులకు వారు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చీ=× సతీష్, ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బీసీ కార్పొరేషన్ డైరెక్టర్ పెంకే జగదీష్, చెక్కపల్లి వినయ్, ఫౌండేషన్ ప్రతినిధులు, స్థానిక ప్రముఖులు పాల్గొన్నారు.



# స్క్రబ్ ఎక్స్ కంపెనీ పేరిట రూ.1.58 కోట్లకు ఘరానా మోసం

### - నిర్వహకుడిని అరెస్ట్ చేసిన మదనపల్లె పోలీసులు

### - వివరాలు వెల్లడించిన డీఎస్పీ బుచ్చిరాజు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లిలో ఇంటి వద్దనే ప్యాకింగ్ పని ఇస్తామని నమ్మించి రూ.1.58 కోట్లకుపైగా వసూలు చేసి మోసానికి పాల్పడిన స్క్రబ్ ఎక్స్ కంపెనీ నిర్వాహకుడిని అరెస్ట్ చేసి రిమాండుకు తరలించినట్లు డి.ఎస్.పి బుచ్చిరాజు తెలిపారు. డి.ఎస్.పి కథనం మేరకు వివరాలు ఇలా ఉన్నాయి. పొట్టి శ్రీరాములు నెల్లూరు జిల్లా వెంకటాచలం మండలానికి చెందిన తిరుమలకొండ రమేష్ (41), మరో వ్యక్తి మురళీకృష్ణతో కలిసి స్క్రబ్ ఎక్స్ ఎంటర్ప్రైజెస్ పేరిట ఓ సంస్థను ప్రారంభించారన్నారు. ఇంట్లోనే ఉంటూ స్క్రబ్స్ ప్యాకింగ్ చేస్తే నెలకు అధిక ఆదాయం వస్తుందని ప్రచారం చేసి, ప్యాకింగ్ మిషన్ కోసం రూ.30వేలు, సెక్యూరిటీ డిపాజిట్ కింద ఒక్కొక్కరి నుంచి రూ.1 లక్ష వరకు వసూలు చేశారు. ఈ క్రమంలో మదనపల్లిలో 90 మంది నుంచి రూ.1.08 కోట్లు, తిరుపతిలో 80 మంది నుంచి రూ.50 లక్షలు, మొత్తంగా రూ.1.59 కోట్లు వసూలు చేసి మోసం చేశారన్నారు. మదనపల్లి - పుంగనూరు రోడ్డులోని మున్సిపల్ పార్క్ వద్ద అనుమానాస్పదంగా తిరుగుతున్న రమేష్‌ను అదుపులోకి తీసుకుని విచారించగా నేరాన్ని అంగీకరించాడన్నారు. అనంతరం వారి కార్యాలయం నుంచి 3 ఫోన్‌పే స్కానర్లు, 3 సెల్‌ఫోన్లు, ప్యాకింగ్ మిషన్, ఖాళీ కవర్లు, బిల్ బుక్స్, కస్టమర్ల అగ్రిమెంట్ పత్రాలను పోలీసులు సీజ్ చేశాన్నారు. నిందితుడిని రిమాండ్‌కు తరలించామన్నారు. ఈ ముఠాపై తిరుపతి ఎస్వీయూ క్యాంపస్ పోలీస్ స్టేషన్‌లోనూ కేసు నమోదైందన్నారు. పరారీలో ఉన్న మిగిలిన నిందితుల కోసం దర్యాప్తు కొనసాగుతోందన్నారు.




# 34 శాతం రిజర్వేషన్ బిల్లు బీసీలకు ఓ వరం

### - బీసీల పక్షపాతి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు

### - టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ హర్షం

మదనపల్లె (ప్రజా సీమ) :



బీసీలకు స్థానిక సంస్థలైన పంచాయతీ, మునిసిపాలిటీ ఎన్నికలలో 34 శాతం రాజకీయ రిజర్వేషన్ కల్పిస్తూ ఏపీ శాసనసభలో ఆమోదించడం చారిత్రాత్మక నిర్ణయమని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ హర్షం వ్యక్తం చేశారు. బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడుతూ బీసీల వెనుకబాటుతనాన్ని గుర్తించి వారి రాజకీయ ఎదుగుదలకు రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం కీలక ముందడుగు అన్నారు. గతంలో స్వర్గీయ మాజీ ముఖ్యమంత్రి నందమూరి తారకరామారావు బీసీల సాధికారతకు పెద్దపీట వేశారన్నారు. ఆయనను స్ఫూర్తిగా తీసుకొని ప్రస్తుత ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు 34 శాతం రిజర్వేషన్ల బిల్లును తీసుకురావడం రాష్ట్ర చరిత్రలో సరికొత్త అధ్యాయమని కొనియాడారు. ఈ నిర్ణయం బీసీల రాజ్యాధికారానికి దోహదపడుతుందన్నారు. బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు అమలు చేసినందుకు ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి లోకేష్ బాబు, ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.

# శిథిలావస్థకు చేరిన పిఠాపురం ఆర్ఆర్‌బీహెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల భవనం పునర్నిర్మించాలి





పిఠాపురం,(ప్రజా సీమ )

పిఠాపురం పట్టణం లోని చారిత్రక ఆర్ఆర్‌బీహెచ్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల శిథిలావస్థకు చేరుకోవడంతో, పాఠశాల పూర్వ విద్యార్థులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. విద్యార్థుల భద్రతను దృష్టిలో ఉంచుకుని ప్రమాదకరంగా మారిన పాత భవనాన్ని తక్షణమే తొలగించి, అదే ప్రాంగణంలో ఆధునిక సౌకర్యాలతో నూతన పాఠశాల భవనాన్ని నిర్మించాలని వారు కోరుతున్నారు .పిఠాపురం మహారాజా వారు విద్యాభివృద్ధికి ప్రాధాన్యతనిస్తూ 1904లో ఈ పాఠశాలకు రాజారావు భావయమ్మ రావు ఉన్నత పాఠశాలగా నామకరణం చేయగా, 1915లో పాఠశాల భవన నిర్మాణం చేపట్టినట్లు పూర్వ విద్యార్థులు తెలిపారు. వందేళ్లకు పైగా చరిత్ర కలిగిన ఈ విద్యాసంస్థలో ఎందరో విద్యావేత్తలు, శాస్త్రవేత్తలు విద్యను అభ్యసించి, దేశ విదేశాల్లో వివిధ రంగాల్లో స్థిరపడ్డారని పేర్కొన్నారు. అయితే సుమారు 110 సంవత్సరాల చరిత్ర కలిగిన పాత భవనం ప్రస్తుతం పూర్తిగా శిథిలావస్థకు చేరుకుందని తెలిపారు. తరగతి గదుల్లో విద్యార్థులు చదువుకోవడం ప్రమాదకరంగా మారడంతో కాకినాడ ఇంజనీరింగ్ కళాశాల నిపుణులు భవనాన్ని పరిశీలించి, తక్షణమే తొలగించాల్సిన అవసరం ఉందని నివేదిక ఇచ్చినట్లు పూర్వ విద్యార్థులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో పాత భవనాన్ని వెంటనే తొలగించి, దాని స్థానంలో విశాలమైన బహిరంగ వేదికను ఏర్పాటు చేసి, చుట్టూ ఆధునిక తరగతి గదులు నిర్మించాలని వారు కోరుతున్నారు. పాఠశాల అభివృద్ధిపై గతంలో పాలకులు, ప్రజాప్రతినిధులు తగినంత శ్రద్ధ చూపలేదని పలువురు పూర్వ విద్యార్థులు ఆవేదన వ్యక్తం చేశారు.

ప్రస్తుతం పిఠాపురం నియోజకవర్గం అభివృద్ధి పథంలో ముందుకు సాగుతున్న తరుణంలో, ఈ చారిత్రక విద్యాసంస్థపై ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని పూర్వ విద్యార్థులు కొండేపూడి శంకర్, బాలెం నూకరాజు అభిప్రాయపడ్డారు. పిఠాపురం ఎమ్మెల్యే, జనసేన అధినేత పవన్ కళ్యాణ్ ప్రత్యేక చొరవ తీసుకుని పాఠశాలను ఆధునిక ప్రమాణాలతో పునర్నిర్మించాలని వారు విజ్ఞప్తి చేశారు. పాఠశాల పూర్వ వైభవాన్ని పునరుద్ధరించడంతో పాటు, భవిష్యత్ తరాల విద్యార్థులకు సురక్షితమైన, విశాలమైన మరియు అన్ని మౌలిక సదుపాయాలతో కూడిన విద్యా వాతావరణాన్ని కల్పించాలని వారు కోరారు.

### హరీష్ రావు, తలసాని శ్రీనివాస యాదవ్‌ల

# హౌజ్ అరెస్ట్...

### ● టిమ్స్ ఆస్పత్రి సందర్శనకు బిఆర్ఎస్ పిలుపు

హైదరాబాద్,ఆగస్ట్19(ప్రజా సీమ )



మాజీ మంత్రులు హరీశ్ రావు, తలసాని శ్రీనివాసయాదవ్‌లను పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. కోకాపేట్‌లోని హరీశ్ రావు నివాసం వద్ద భారీగా పోలీసులను మోహరించారు. సనత్‌నగర్ టిమ్స్ హాస్పిటల్ సందర్శనకు హరీశ్ రావు పిలుపునిచ్చిన నేపథ్యంలో పోలీసులు అరెస్ట్ చేశారు. కాగా, రాష్ట్రంలోని అన్ని వర్గాల ప్రజలకు సూపర్ స్పెషాలిటీ వైద్యసేవలను చేరువ చేయాలని కేసీఆర్ ప్రభుత్వం సంకల్పించింది. ఇందులో భాగంగా నగరం నలు వైపులా 'టిమ్స్' పేరుతో సూపర్‌స్పెషాలిటీ దవాఖానల నిర్మాణానికి శ్రీకారం చుట్టింది.

# పిఠాపురంలో మూలనపడ్డ తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు

### విరవ పీహెచ్‌సీ ఆవరణలో సుమారు 30 వాహనాలు.. కారణాలపై అధికారుల వివరణ కోరుతున్న ప్రజలు

పిఠాపురం:(ప్రజా సీమ )




పిఠాపురం మండలం విరవ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం (పీహెచ్‌సీ) ఆవరణలో సుమారు 30 తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు మూలన పడి ఉండటంపై పలు ప్రశ్నలు వ్యక్తమవుతున్నాయి. ప్రజలకు, గర్భిణులకు అత్యవసర రవాణా సేవలు అందించాల్సిన ఈ వాహనాలు వినియోగంలో లేకుండా ఒకేచోట నిలిపివేయడంపై స్థానికులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఈ వాహనాలు ప్రస్తుతం ఎందుకు వినియోగంలో లేవు? కొత్త తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాలు అందుబాటులోకి రావడమే కారణమా? లేక పాత వాహనాల్లో సాంకేతిక సమస్యలు తలెత్తాయా? వాహనాల నిర్వహణకు సంబంధించిన ఇతర కారణాలు ఏమైనా ఉన్నాయా? అనే సందేహాలు ప్రజల్లో నెలకొన్నాయి. వాహనాలు చాలాకాలంగా ఒకేచోట నిలిపివేయడంతో అవి నిరుపయోగంగా మారుతున్నాయా అనే ప్రశ్నలు కూడా వినిపిస్తున్నాయి. ప్రజా అవసరాలకు వినియోగించాల్సిన వాహనాలను ఇలా నిలిపివేయడానికి గల కారణాలను సంబంధిత అధికారులు స్పష్టంగా వెల్లడించాలని పలువురు కోరుతున్నారు. తల్లి--బిడ్డ ఎక్స్‌ప్రెస్ వాహనాల ప్రస్తుత పరిస్థితి, అవి వినియోగంలో లేకపోవడానికి గల కారణాలు, సాంకేతిక సమస్యలు ఉన్నాయా? కొత్త వాహనాలు అందుబాటులోకి వచ్చాయా? అనే అంశాలపై అధికారులు వివరాలు వెల్లడించాలని స్థానికులు కోరుతున్నారు.

ప్రజాసీమ

## బాలికల బద్రతపై విధ్యార్థినిలకు అవగాహన

### ఆత్మవిశ్వాసం, స్వియరక్షణ, సామాజిక బాధ్యతలపై వివరణ

**వేంపల్లె ప్రజాసీమ:**

బాలికల బద్రతపై ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ విద్యార్థినీలకు అవగాహన సదస్సు నిర్వహించారు. బుధవారం ఆ క్యాంపస్ లోని మహిళా సెల్, ఐసిసి, ఎన్ఎస్ఎస్ విభాగాల సంయుక్త ఆధ్వర్యంలో పియూసి విధ్యార్థినీలకు ఆత్మవిశ్వాసం, స్వియరక్షణ, చట్టపరమైన హక్కులు, అప్రమత్త, సామాజిక బాధ్యతలపై ఆర్కేవ్యాలి ఎస్పై శ్రీప్రియ వివరణ ఇచ్చారు. విధ్యార్థినీలు ఎటువంటి పరిస్థితుల్లోనైనా ధైర్యంగా ఉండాలని, సమస్యలను నిర్భయంగా తెలియజేయాలని సూచించారు. చదువుపై శ్రద్ధ చూపి, దేశానికి మంచి పౌరులుగా తయారు కావాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ కోఆర్డినేటర్ డా. దీప్తి, ఐసిసి కోఆర్డినేటర్ రత్నకుమారి, వార్డెన్లు ప్రభావతి, షంషాద్ బేగం, సెక్యూరిటీ అధికారి రుద్ర రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.



## బిసిలపై టిడిపి సెల్ఫ్ డబ్బా

### - బిసిల నిజమైన నేస్తం కాంగ్రెస్

### - కాంగ్రెస్ రాష్ట్ర మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

బీసీల విషయంపై తెలుగుదేశం పార్టీది సెల్ఫ్ డబ్బా అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి అన్నారు. బుధవారం విలేకరులతో మాట్లాడుతూ టిడిపి ఆవిర్భావం కాకమునుపే బీసీల సాధికారతకు కాంగ్రెస్ పార్టీ కృషి చేసిందన్నారు. విద్యా, ఉద్యోగాల్లో వెనుకబడిన తరగతులకు 25 శాతం రిజర్వేషన్లు కల్పించినట్లు తెలిపారు. అప్పటికి టిడిపి, జనసేన, వైకాపా పుట్టలేదన్నారు. బీసి కార్పొరేషన్, కమిషన్, డైరెక్టరేట్ లు ఏర్పాటు చేసింది కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే అని గుర్తు చేశారు. బీసిలకు ప్రత్యేక హాస్టళ్లు, గురుకుల పాఠశాలలు, స్టడీ సర్కిల్స్, దోభీఘాట్లు కాంగ్రెస్ హయాంలో ప్రారంభమైనవే అన్నారు. స్థానిక సంస్థల్లో బీసిలకు 34 శాతం రిజర్వేషన్ల కల్పనకు 1994లోనే చట్టం చేశారని, ఆ చట్టాన్ని ఏపి సిఎం చంద్రబాబు చేసినట్లు చెప్పుకోవడం శోచనీయమన్నారు. బీసీలకు న్యాయం చేసింది కాంగ్రెస్ అయితే తామే చేసినట్లు టిడిపి చెప్పుకోవడం హాస్యాస్పదం అని అన్నారు. టిడిపికీ బీసిలపై నిజమైన ప్రేమ ఉంటే చంద్రబాబు స్థానంలో బీసి అభ్యర్థిని ముఖ్యమంత్రి చేయాలని తులసిరెడ్డి సవాల్ విసిరారు.



## ఆర్టీసీ ఫీడర్ లో మరమ్మత్తు పనులు

### - ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 వరకు విద్యుత్ సరఫరా నిలిపివేత


**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక ఆర్టీసీ ఫీడర్ పరిధిలో మరమ్మత్తుల పనుల నేపథ్యంలో ఆయా ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా నిలిపి వేయనున్నట్లు విద్యుత్ ఇంచార్జీ అధికారి మైకల్ జాక్సన్ వెల్లడించారు. నేడు గురువారం ఉదయం 9 నుంచి మధ్యాహ్నం 12.30 గంటల వరకు విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఫీడర్ పరిధిలోని చెట్ల కొమ్మలు తొలగింపు సందర్భంగా ఎస్సీ కాలనీ, కడప రోడ్డు, ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్, టిటిడి కళ్యాణ మండపం, చైతన్య హైస్కూల్, పియాతోట, బుడిదగుంట, గవర్నమెంట్ హాస్పిటల్, గౌరిదేవి ఆలయం, కాపువీధి, పాతపేట, బ్యాంక్ సర్కిల్ ఏరియా, అమ్మవారిశాల వీధి, బొడ్డచావిడి, బిడాలమిట్టా తదితర ప్రాంతాల్లో విద్యుత్ సరఫరా ఉండదన్నారు. ఈ విషయాన్ని వినియోగదారులు గుర్తించి విద్యుత్ సిబ్బందికి సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

## బైరెడ్డి వారి రిసెప్షన్ వేడుకల్లో రెడ్యం సోదరులు

**ఖాజీపేట (ప్రజా సీమ)**

పోరుమామిళ్ల రెడ్డి నగర్‌కు చెందిన బైరెడ్డి విజయ సుధారాణి ఏకైక కుమారుడు జగదీష్ రెడ్డి, కావ్య రెడ్డి దంపతుల రిసెప్షన్ వేడుకలు పోరుమామిళ్లలోని చిత్తా గ్రాండ్ పోర్ట్‌లో ఘనంగా నిర్వహించారు.ఈ వేడుకలకు వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకటసుబ్బారెడ్డి, వైఎస్సార్‌సీపీ కే.సీ. కెనాల్ ప్రాజెక్ట్ మాజీ వైస్ చైర్మన్ రెడ్యం చంద్రశేఖరరెడ్డి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. నూతన దంపతులు కలకాలం చూడముచ్చటైన జంటగా సుఖసంతోషాలతో జీవించాలని జీసెస్‌ను ప్రార్థించినట్లు వారు తెలిపారు.కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల ఇన్‌చార్జ్, రంగసముద్రం మాజీ సర్పంచ్ చిత్త రవిప్రకాశ్‌రెడ్డి, వైఎస్సార్‌సీపీ ప్రచార విభాగం రాష్ట్ర సంయుక్త కార్యదర్శి చాపాటి లక్ష్మీనారాయణరెడ్డి, మండల పరిషత్ ఉపాధ్యక్షుడు చెన్ను రాజశేఖర్, వైఎస్సార్‌సీపీ విద్యార్థి విభాగం రాష్ట్ర కార్యదర్శి చిత్త గిరి ప్రణీత్‌రెడ్డి, మాజీ సర్పంచ్ ఆదిబోయిన కొండయ్య యాదవ్ తదితరులు పాల్గొన్నారు.



# చేబ్రోలులో 'ఈగల్ పల్లెబాట'

## డ్వాక్రా మహిళలకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలపై అవగాహన






**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు మండలం చేబ్రోలు గ్రామంలో బుధవారం 'ఈగల్ పల్లెబాట' కార్యక్రమాన్ని నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా డ్వాక్రా మహిళలకు మాదకద్రవ్యాల దుష్పరిణామాలు, డ్రగ్స్ నిర్మూలనపై అవగాహన కల్పించారు.ఈ సందర్భంగా ఈగల్ సీఐ జి. వెంకటేశ్వరరావు మాట్లాడుతూ.. గంజాయి, మత్తు పదార్థాలు, ఇతర మాదకద్రవ్యాల వినియోగం వ్యక్తుల జీవితాలతో పాటు కుటుంబాలు, సమాజంపై తీవ్ర ప్రభావం చూపుతుందని తెలిపారు. ముఖ్యంగా యువత డ్రగ్స్‌కు ఆకర్షితులు కాకుండా తల్లిదండ్రులు పిల్లల ప్రవర్తనపై అప్రమత్తంగా ఉండాలని, వారికి సరైన మార్గదర్శనం అందించాలని సూచించారు.మాదకద్రవ్యాల అక్రమ రవాణా, విక్రయం లేదా వినియోగానికి సంబంధించిన సమాచారం తెలిసిన వెంటనే ఈగల్ టోల్‌ఫ్రీ నంబర్ 1972కు లేదా సమీప పోలీస్‌స్టేషన్‌కు సమాచారం అందించాలని కోరారు. సమాచారం అందించే వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని తెలిపారు.డ్వాక్రా మహిళలు మాదకద్రవ్యాల నిర్మూలనలో భాగస్వాములు కావాలని, తమ కుటుంబ సభ్యులు, పిల్లలు, యువతను డ్రగ్స్‌కు దూరంగా ఉంచేలా అవగాహన కల్పించాలని సీఐ సూచించారు.అనంతరం డ్వాక్రా మహిళలతో మాదకద్రవ్యాలకు దూరంగా ఉంటామని, డ్రగ్స్ నిర్మూలనకు తమ వంతు సహకారం అందిస్తామని ప్రతిజ్ఞ చేయించారు.ఈ కార్యక్రమంలో ఈగల్ సీఐ జి. వెంకటేశ్వరరావు, ఏపీఎం విజయలక్ష్మి, సీసీ వెంకటరమణతో పాటు ఈగల్ సిబ్బంది పాల్గొన్నారు.

## సాంకేతిక విద్యలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న అదిత్య ఇంజినీరింగ్ కళాశాల

### - బి.టెక్ ఫస్టియర్ విద్యార్థులకు ఘనంగా ఓరియంటేషన్ ప్రోగ్రాం

### - నూతన విద్యార్థులకు స్వాగతం పలికిన కళాశాల యాజమాన్యం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని అదిత్య ఇంజినీరింగ్ కళాశాల మదనపల్లెలో నూతనంగా ప్రవేశం పొంది మొదటి సంవత్సరం బిటెక్ విద్యార్థులకు బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు.విద్యార్థులకు కళాశాల విద్యా విధానాలు,ఇంజినీరింగ్ విద్య ప్రాముఖ్యత,అకడమిక్ నియమావళి, విద్యార్థుల సమగ్ర అభివృద్ధికి అందుబాటులో ఉన్న అవకాశాలపై అవగాహన కల్పించడమే ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యం.ఇందులో భాగంగా కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ ఆర్.రామమోహన్ రెడ్డి మరియు ప్రెసిడెంట్ ఎం.నాగమల్లారెడ్డి పాల్గొని కళాశాల న్యూస్‌లెటర్‌ను ఆవిష్కరించారు .ఈ సందర్భంగా నూతనంగా కళాశాలలో చేరిన బీటెక్ మొదటి సంవత్సరం విద్యార్థులకు వారు శుభాకాంక్షలు తెలిపారు.విద్యార్థులు క్రమశిక్షణ,పట్టుదల ,నిరంతర అభ్యాసంతో ముందుకు సాగుతూ ఉన్నత లక్ష్యాలను సాధించాలని ఆకాంక్షించారు. కళాశాలలో లభించే విద్యా,సాంకేతిక మరియు ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకుని తమ భవిష్యత్తుకు బలమైన పునాది వేసుకోవాలని సూచించారు.ఈ సందర్భంగా కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి విద్యార్థులను ఉద్దేశించి ప్రసంగిస్తూ ఇంజినీరింగ్ విద్య అనేది కేవలం డిగ్రీ సాధించడానికి మాత్రమే కాకుండా జ్ఞానం,నై పుణ్యాలు ,సృజనాత్మకత ,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలను పెంపొందించుకునే గొప్ప అవకాశమని తెలిపారు.విద్యార్థులు మొదటి సంవత్సరం నుంచే తమ లక్ష్యాలను నిర్దేశించుకొని, సాంకేతిక పరిజ్ఞానంతోపాటు కమ్యూనికేషన్, సమస్య పరిష్కార నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాలని సూచించారు.అనంతరం కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు కళాశాల ప్రగతి,విద్యా కార్యకలాపాలు, విద్యార్థుల కోసం నిర్వహిస్తున్న వివిధ కార్యక్రమాలపై సమగ్ర నివేదికను అందించారు. విద్యార్థులు కళాశాలలో లభించే విద్యా,సాంకేతిక,సాంస్కృతిక,క్రీడా మరియు ఇతర అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు .డీన్ అకడమిక్స్ డాక్టర్ వి.వి.ఎన్ భాస్కర్ ఇంజినీరింగ్ విద్య యొక్క ప్రాధాన్యతను వివరిస్తూ,ప్రస్తుత పోటీ ప్రపంచంలో ఇంజినీరింగ్ విద్యార్థులకు అవసరమైన సాంకేతిక నైపుణ్యాలు,పరిశ్రమ అవసరాలు,ఉన్నత విద్య మరియు కెరీర్ అవకాశాలపై అవగాహన కల్పించారు. విద్యార్థులు తరగతి గది విద్యతోపాటు ప్రాక్టికల్ నాలెడ్జ్,ప్రాజెక్ట్ ఆధారిత





అభ్యాసం మరియు నూతన సాంకేతికతలపై దృష్టి పెట్టాలని తెలిపారు.డాక్టర్ పి.సలీమా కళాశాల న్యూస్‌లెటర్ గురించి విద్యార్థులకు వివరించారు.విద్యార్థులు తమ ప్రతిభను, సృజనాత్మకతను, రచనా నైపుణ్యాలను ప్రదర్శించేందుకు న్యూస్‌లెటర్ ఒక మంచి వేదికగా ఉపయోగపడుతుందని తెలిపారు.ఈ సందర్భంగా ఆవిష్కరించిన న్యూస్‌లెటర్‌లో కళాశాల విద్యా,సాంకేతిక, సాంస్కృతిక మరియు ఇతర కార్యకలాపాలకు సంబంధించిన విశేషాలను పొందుపరి చినట్లు వివరించారు. డాక్టర్ టి.అమరనాథ రెడ్డి కళాశాల అకడమిక్ రెగ్యులేషన్స్ మరియు విద్యా నియమావళిపై విద్యార్థులకు సమగ్ర అవగా హన కల్పించారు .క్రెడిట్లు, హాజరు,పరీక్షా విధానం, అంతర్గత మూల్యాంకనం,సెమిస్టర్ విధానం మరియు విద్యార్థులు పాటించాల్సిన అకడమిక్ నియమాలను వివరించారు .విద్యార్థులు క్రమశిక్షణతో వ్యవహరిస్తూ ,అకడమిక్ నియమాలను పాటించి తమ విద్యా ప్రగతిని మెరుగుపరుచుకోవాలని సూచించారు.ఈ ఓరియంటేషన్ కార్యక్రమం ద్వారా నూతన విద్యార్థులకు కళాశాల విద్యా వాతావరణం ,నియమావళి, భవిష్యత్ అవకాశాలు మరియు తమ కెరీర్ లక్ష్యాలపై స్పష్టమైన అవగాహన ఏర్పడింది. కార్యక్రమం విద్యార్థుల్లో కొత్త ప్రయాణం – కొత్త లక్ష్యం – కొత్త విజయాలనే స్ఫూర్తిని నింపింది.ఈ కార్యక్రమంలో డాక్టర్ వి.ఆర్ సితార,ఎన్.అజిత,కే.ఈశ్వర్ రెడ్డి విభాగతిపతులు అధ్యాపకులు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

## ఎన్నికల కమిషన్ మార్గదర్శకాలను పక్కగా అమలు చేయాలి





### - జిల్లాలో స్థానిక సంస్థల ఎన్నికలకు పటిష్ట ఏర్పాట్లు

### - అన్నమయ్య కలెక్టర్ నిశాంత్ కుమార్ వెల్లడి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

జిల్లాలో నిర్వహించనున్న పంచాయతీ, మున్సిపల్ ఎన్నికల ప్రక్రియలో భాగంగా ఎన్నికల నిర్వహణకు సంబంధించి అన్ని ఏర్పాట్లను పకడ్బందీగా చేపడుతున్నామని అన్నమయ్య జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్ రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతాకు వివరించారు.బుధవారం రాష్ట్ర ఎన్నికల కమిషనర్ అనిల్ చంద్ర పునేతా జిల్లా కలెక్టర్లు,జాయింట్ కలెక్టర్లతో నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్‌లో మదనపల్లె కలెక్టరేట్ నుంచి జిల్లా కలెక్టర్ నిశాంత్ కుమార్,జాయింట్ కలెక్టర్ శివ్ నారాయణ శర్మ పాల్గొన్నారు.వీడియో కాన్ఫరెన్స్‌లో రాష్ట్ర ఎన్నికల కమిషనర్ పంచాయతీ,మున్సిపల్ ఎన్నికలకు సంబంధించి ఓటర్ల మ్యాపింగ్,పోలింగ్ కేంద్రాల ఏర్పాటు,ఎస్సీ,ఎస్టీ,బీసీ ఓటర్ల గుర్తింపు,ఎన్నికల సామగ్రి అవసరాల అంచనా,సున్నిత, అత్యంత సున్నిత పోలింగ్ కేంద్రాల గుర్తింపు,ప్రతి పంచాయతీ,మండలం,మున్సిపాలిటీకి ఎన్నికల అధికారుల నియామకం తదితర అంశాలపై తీసుకోవాల్సిన చర్యలపై జిల్లా అధికారులకు దిశానిర్దేశం చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలోని 411 గ్రామ పంచాయతీలకు సంబంధించి ప్రస్తుతం ఎటువంటి సమస్యలు లేవని తెలిపారు.పోల్ కమ్యూనికేషన్ ప్రక్రియ పూర్తయిందని,పోలీస్ స్టేషన్ల వెరిఫికేషన్ ప్రక్రియ కొనసాగుతోందని పేర్కొన్నారు.ఎస్సీ,ఎస్టీ,బీసీ ఓటర్ల గుర్తింపు ప్రక్రియ ప్రారంభమైందని,నిర్ణయించిన గడువులోగా ప్రక్రియను పూర్తి చేసేందుకు పనుల వేగాన్ని మరింత పెంచుతామని చెప్పారు.కోర్టు కేసుల కారణంగా ప్రభావితమైన యూఎల్‌బిలకు సంబంధించి అవసరమైన సన్నాహక పనులు పూర్తయ్యాయని,తదుపరి కోర్టు తీర్పు మరియు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఆదేశాల కోసం ఎదురుచూస్తున్నామని కలెక్టర్ వివరించారు.జిల్లాలో సున్నిత,అత్యంత సున్నిత ప్రాంతాల గుర్తింపునకు సంబంధించి ఎన్నికల కమిషన్ నిర్దేశించిన అంశాలను పరిగణనలోకి తీసుకుంటున్నామని తెలిపారు.జిల్లా ఎస్పీతో సమావేశం నిర్వహించి సమస్యాత్మక ప్రాంతాలను గుర్తిస్తున్నామని,ఎన్నికల సమయంలో ఎలాంటి అవాంఛనీయ ఘటనలు చోటుచేసుకోకుండా గత ఒకటి రెండు నెలలుగా అసాంఘిక శక్తులపై నిఘా ,నియంత్రణ చర్యలు చేపడుతున్నామని పేర్కొన్నారు.ఎన్నికల నిర్వహణకు అవసరమైన బ్యాలెట్ బాక్సులను ఇతర జిల్లాల నుంచి సమకూర్చుకోవాల్సి ఉందని,ఇందుకోసం అధికారులను పంపించి అవసరమైన సమాచారాన్ని త్వరలో అందజేస్తామని కలెక్టర్ తెలిపారు.రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇచ్చిన అన్ని సూచనలు,మార్గదర్శకాలను నమోదు చేసుకున్నామని,వాటిని నిబంధనల ప్రకారం అమలు చేస్తూ ఎన్నికల ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహించేందుకు అన్నిచర్యలు తీసుకుంటామని కలెక్టర్ స్పష్టం చేశారు.ఈ వీడియో కాన్ఫరెన్స్‌లో డీఆర్వో వెంకటేష్,జిల్లా పంచాయతీ అధికారి రాధమ్మ, ఎస్జీఎ స్డబ్ల్యూ జిల్లా అధికారి అమం‌ నాథ్ రెడ్డి,మదనపల్లె,రాయచోటి,పుంగనూరు,బి. కొత్తకోట మున్సిపల్ కమిషనర్లు ప్రమీల,రమణారెడ్డి, మధుసూదన్ రెడ్డి,రమాదేవి తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# బడుగు,బలహీన వర్గాల పక్షపాతి సీఎం చంద్రబాబు

## - 34 శాతం రిజర్వేషన్లతో బీసీలకు రాజకీయ భరోసా

## - టిడిపి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య హర్షం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

34 శాతం రిజర్వేషన్లతో బీసీలకు కూటమి ప్రభుత్వం రాజకీయ భరోసా కల్పించిందని టిడిపి నియోజకవర్గం బీసీ సెల్ అధ్యక్షులు ముసలికుంట నాగయ్య హర్షం వ్యక్తం చేశారు.బుధవారం తన కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో బిసి నాయకులు ముదిమడుగు రామ్మూర్తి, కలిచెర్ల రామ్మూర్తిలతో కలిసి ఆయన పాల్గొన్నారు.ఈ సందర్భంగా ముసలికుంట నాగయ్య మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు బడుగు, బలహీన వర్గాల పక్షపాతి అని స్థానిక సంస్థల ఎన్నికల్లో 34 శాతం రిజర్వేషన్ కల్పించడమే ఇందుకు నిదర్శనమన్నారు .బీసీల రాజకీయ,సామాజిక, ఆర్థిక సాధికారతకు ఈ నిర్ణయం దోహదపడుతుందన్నారు. గ్రామీణ ప్రాంతాల్లో వెనుకబాటుతనాన్ని ఎదుర్కొంటున్న బీసీ వర్గాలకు 34 శాతం రిజర్వేషన్లు బలమైన పునాదిగా మారతాయన్నారు.సర్పంచ్,వార్డు సభ్యులు,ఎంపీటీసీ,జడ్పీటీసీ స్థాయి నుంచి మున్సిపల్ చైర్మన్లు,మేయర్ల వరకు అన్నిస్థాయిల్లో బీసీలకు రాజకీయ ప్రాతినిధ్యం పెరిగే అవకాశం ఏర్పడుతుందని కొనియాడారు.అదేవిధంగా బిసిలకు కేటాయించిన నామినేటెడ్ పదవులను త్వరితగతిన భర్తీ చేస్తే స్థానిక సంస్థల ఎన్నికల్లో సానుకూలంగా మారుతుందన్నారు.మదనపల్లె ఎమ్మెల్యే షాజహాన్ బాషా శాసనసభలో చేసిన ధన్యవాద ప్రసంగం అద్భుతంగా ఉందన్నారు.నియోజకవర్గంలో బీసీలకు ఆయన సంపూర్ణ సహకారం అందిస్తున్నారని ప్రశంసించారు.బీసీ రిజర్వేషన్ బిల్లు ప్రవేశపెట్టినందుకు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు,ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్,ఐటీ మంత్రి నారా లోకేష్,బీసీ సంక్షేమ శాఖ మంత్రి సవితమ్మ,ఎమ్మెల్యే షాజహాన్ బాషాలకు ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు.అనంతరం



ముదిమడుగు రామ్మూర్తి మాట్లాడుతూ బీసీలకు పెద్దపీట వేస్తున్న ఏకైక పార్టీ తెలుగుదేశం అన్నారు.34 శాతం రిజర్వేషన్ బిల్లు చారిత్రాత్మక నిర్ణయమని, ఇటువంటి నిర్ణయాలు భవిష్యత్తులో బీసీలకు రాజ్యాధికారం సాకారం చేసుకునేందుకు దోహదపడతాయని ధీమా వ్యక్తం చేశారు.దీనిని దృష్టిలో ఉంచుకొని బీసీలంతా ఏకతాటిపై నడిచి స్థానిక సంస్థల ఎన్నికల్లో కూటమి అభ్యర్థులు ఘనవిజయానికి కృషి చేయాలని పిలుపునిచ్చారు.

# రాజంపేటలో ఘనంగా ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ వేడుకలు

**రాజంపేట (ప్రజా సీమ):**

కడప జిల్లా రాజంపేటలో ప్రపంచ ఫోటోగ్రాఫర్స్ దినోత్సవ వేడుకలను అన్నమయ్య ఫోటో ఁ వీడియో గ్రాఫర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం ఘనంగా నిర్వహించారు. అసోసియేషన్ అధ్యక్షులు జ్యోతి సాయికుమార్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో తొలుత కెమెరా సృష్టికర్త లూయిస్ డాగురే చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా జ్యోతి సాయికుమార్ మాట్లాడుతూ పుట్టుక నుంచి మరణం వరకు ప్రతి సందర్భంలోనూ ఫోటోకు సమాజంలో ఎంతో ప్రాధాన్యత ఉందన్నారు. ఫోటోగ్రఫీ వృత్తిపై ఆధారపడిన వారిని ప్రభుత్వం గుర్తించి, సంక్షేమ పథకాలు అందించి ఆదుకోవాలని కోరారు.అనంతరం యూనియన్ సలహాదారుడు రమణ సహకారంతో పేదలకు భోజన ప్యాకెట్లను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యక్షులు చిన్నయ్య, కోశాధికారి సుబ్రహ్మణ్యం, కార్యదర్శి సుబ్బు, జాయింట్ సెక్రటరీ సురేంద్ర, సభ్యులు సునీల్, రమేష్, శ్రీను, నరేంద్ర, మనోజ్, రమణ, కిషోర్, నగేష్, మాజీ అధ్యక్షులు మందా సుబ్బరాయుడు తదితరులు పాల్గొన్నారు.





# విద్యార్థులతో మమేకమై సమస్యలు, సౌకర్యాలపై ఆరా





## కస్తూరిబా పాఠశాలలో రాష్ట్ర వినియోగదారుల విజిలెన్స్ కమిటీ సభ్యురాలిఫరీదా ఆకస్మిక తనిఖీ

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

సాధారణ తనిఖీల్లో భాగంగా జిల్లాకు వచ్చిన ఆంధ్రప్రదేశ్ స్టేట్ కన్స్యూమర్ విజిలెన్స్ కమిటీ సభ్యురాలు ఫరీదా పుల్లంపేటలోని కస్తూరిబా బాలికల పాఠశాలను ఆకస్మికంగా తనిఖీ చేశారు.ఈ సందర్భంగా తరగతి గదులను పరిశీలించిన ఆమె విద్యార్థులతో మమేకమై వారి విద్యాభ్యాసం, అవసరాలు, ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులతో ప్రత్యేకంగా మాట్లాడి పాఠశాలలో అందుతున్న సౌకర్యాలపై వారి అభిప్రాయాలను తెలుసుకున్నారు.అనంతరం మధ్యాహ్న భోజనాన్ని తనిఖీ చేసి, విద్యార్థులతో కలిసి భోజనం నాణ్యత, రుచి, మెనూ అమలుపై ఆరా తీశారు. ప్రతిరోజూ నిర్ణయించిన మెనూ ప్రకారం భోజనం అందిస్తున్నారా? ఏమైనా ఇబ్బందులు ఉన్నాయా? అని బాలికలను అడిగి తెలుసుకున్నారు. విద్యార్థులకు ఏవైనా సమస్యలు ఉంటే తన దృష్టికి తీసుకురావాలని సూచించారు .అనంతరం ప్రిన్సిపాల్ , ఉపాధ్యాయులతో సమావేశం నిర్వహించి పాఠశాలకు సంబంధించిన రికార్డులను పరిశీలించారు. విద్యార్థుల అవసరాలను గుర్తించి వారికి నాణ్యమైన విద్య అందించడంతో పాటు పాఠశాలను అన్ని రంగాల్లో ముందంజలో నిలిపేందుకు ఉపాధ్యాయులు సమష్టిగా కృషి చేయాలని సూచించారు.

# జయరామిరెడ్డి మృతికి రెడ్యం సోదరుల సంతాపం

**ఖాజీపేట (ప్రజా సీమ )**

చెన్నూరు మండలం కొక్కిరాయపల్లె మాజీ మునసబ్ మాదు జయరామిరెడ్డి (82) అనారోగ్యంతో నెల్లూరు నారాయణ ఆసుపత్రిలో చికిత్స పొందుతూ మృతి చెందారు. ఆయన మృతదేహాన్ని స్వగృహానికి తీసుకురాగా వైఎస్సార్‌సీపీ రాష్ట్ర కార్యదర్శి రెడ్యం వెంకట సుబ్బారెడ్డి, నేత రెడ్యం చంద్రశేఖర్‌రెడ్డి పూలమాల వేసి నివాళులర్పించారు. కుటుంబ సభ్యులను పరామర్శించి ప్రగాఢ సానుభూతి తెలిపారు.



# జర్నలిస్టులు సేవా కార్యక్రమాలను కొనసాగించాలి







## సూపరిటెండెంట్ కేజియా రాణి

## రక్తదాన శిబిరం విజయవంతం కావడంతో..

## వైద్యులకు ఏపీయూడబ్ల్యూజే ఘన సన్మానం

**రాజంపేట (ప్రజా సీమ):**

సమాజ శ్రేయస్సు కోసం అహర్నిశలు కృషి చేస్తున్న జర్నలిస్టులు రానున్న రోజుల్లో కూడా ఇలాంటి సేవా కార్యక్రమాలు మరెన్నో చేపట్టాలని ఆకాంక్షించారు. ఈనెల 17వ తేదీన ఏపీయూడబ్ల్యూజే 70 వ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా రాజంపేట ప్రభుత్వ ఏరియా ఆసుపత్రిలో నిర్వహించిన రక్తదాన శిబిరం విజయవంతం కావడంతో బుధవారం ఏపీయూడబ్ల్యూజే ప్రతినిధులు ప్రభుత్వ ఆసుపత్రి సూపరిటెండెంట్ కేజియా రాణీ, వైద్యులు శుభశ్రీ లను శాలవాతో సత్కరించి కృతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సూపర్డెంట్ కేజియా రాణి మాట్లాడుతూ ఆంధ్రప్రదేశ్ యూనియన్ ఆఫ్ వర్కింగ్ జర్నలిస్ట్ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా ఒక మంచి కార్యక్రమాన్ని నిర్వహించి విజయవంతం చేశారన్నారు. ప్రతి మూడు నెలలకు లేదా ఆరు నెలలకు ఇలాంటి కార్యక్రమాలు చేయడం వల్ల ప్రజలకు ఎంతగానో సహాయపడుతుందన్నారు. స్థానిక ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్వహించిన ఈ కార్యక్రమం విజయవంతమైందని హర్షం వ్యక్తం చేశారు. అనంతరం యూనియన్ తరపున రక్తదాన శిబిరం కార్యక్రమానికి సంబంధించి బాధ్యతలు తీసుకొని విజయవంతంగా సక్సెస్ చేసినందుకు ఏపీయూడబ్ల్యూజే తాలూకా కమిటీ సభ్యులు దివాకర్ ను వైద్యులు చేతులు మీదుగా స్వీట్ బాక్స్ అందజేసి శాలవాతో ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా ఉపాధ్యక్షులు భాస్కర్, జిల్లా ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఓబులేసు, తాలూకా కార్యదర్శి నాగేంద్ర ప్రసాద్, కమిటీ సభ్యులు రాయలు, సుధాకర్, నరసింహ తదితరులు పాల్గొన్నారు.

# జెండామాని వీధిలో టీడీపీ 'డోర్ టు డోర్' కార్యక్రమం

**రాజంపేట (ప్రజా సీమ):**

రాజంపేట మున్సిపాలిటీలోని జెండామాని వీధిలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'డోర్ టు డోర్' కార్యక్రమాన్ని బుధవారం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ డి. నవీన్ కుమార్, టౌన్ ప్రెసిడెంట్ సుబ్రహ్మణ్యం నాయుడు, క్లస్టర్ ఇన్‌చార్జ్ కరీం తదితర పార్టీ నాయకులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా నాయకులు ఇంటింటికీ వెళ్లి ప్రజలను కలుసుకుని రెండేళ్ల టీడీపీ ప్రభుత్వ పాలనలో అమలు చేస్తున్న సంక్షేమ పథకాలను వివరించారు. ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాల ప్రయోజనాలు అర్హులైన ప్రతి కుటుంబానికి చేరుతున్నాయా లేదా అనే విషయాలను ప్రజలను అడిగి తెలుసుకున్నారు. ఇంకా ఏవైనా సమస్యలు లేదా సంక్షేమ పథకాల విషయంలో ఇబ్బందులు ఉంటే తమ దృష్టికి తీసుకురావాలని సూచించారు. ముఖ్యంగా ఎన్టీఆర్ భరోసా సామాజిక పింఛన్లు, తల్లికి వందనం, దీపం పథకం, శ్రీశక్తి, ఆటో డ్రైవర్లకు సేవలు, అన్నదాత సుఖీభవ, ఎన్టీఆర్ వైద్య సేవలు తదితర సంక్షేమ కార్యక్రమాల గురించి ప్రజలకు వివరించారు. అలాగే ఎన్టీఆర్ వైద్య సేవలు, ముఖ్యమంత్రి సహాయ నిధి (సీఎంఆర్ఎఫ్) ద్వారా అందుతున్న ఆర్థిక సహాయం గురించి కూడా ప్రజలకు అవగాహన కల్పించారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందేలా పార్టీ నాయకులు, కార్యకర్తలు ప్రజలకు అందుబాటులో ఉంటారని నాయకులు తెలిపారు. కార్యక్రమంలో టీడీపీ నాయకులు, కార్యకర్తలు, స్థానిక ప్రజలు పాల్గొన్నారు.





# ఆరుతడి పంటలపై దృష్టి సారించాలి

## - పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు డా.ప్రభాకర్ రెడ్డి

## - ఇడుపులపాయలో పొలంబడి

**వేంపల్లె ప్రజాసీమ:**




ఎల్ నినో ప్రభావం నేపథ్యంలో వర్షభావ పరిస్థితులను దృష్టిలో ఉంచుకుని ఆరుతడి పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని పులివెందుల వ్యవసాయ సహాయ సంచాలకులు డా.ప్రభాకర్ రెడ్డి సూచించారు. బుధవారం ఇడుపులపాయ గ్రామంలో పొలంబడి కార్యక్రమాన్ని నిర్వహించారు. సముద్ర ఉపరితల ఉష్ణోగ్రతలు అసాధరణంగా పెరగడాన్ని ఎల్ నినో అంటరాని, దీంతో రుతుపవనాలు బలహీనపడి తీవ్ర వర్షాభావ పరిస్థితులు, కరువులు, జలాశయాల్లో నీటి మట్టాలు అడుగంటడం వంటి తీవ్రమైన వాతావరణ మార్పులు సంభవిస్తాయని తెలిపారు. వర్షపాతం తగ్గడం వల్ల ఖరీఫ్ తదితర సాగు అంచనాలు దెబ్బతింటాయని వెల్లడించారు. ప్రస్తుత ఎల్ నినో ప్రభావ దృష్ట్యా స్వల్పకాలిక వ్యవధి గల పంటలను సాగు చేయాలన్నారు. రైతుకు వివిధ రకాల పథకాలు లబ్ది పొందేందుకు తప్పనిసరి 11 అంకెల విశిష్ట సంఖ్యను నమోదు చేసుకోవాలన్నారు. అలాగే వరి నాటే సమయంలో నారు కొనలు తుంచి నాటుకోవాలని, కాలిబాటలు తప్పనిసరిగా చేసుకోవాలని కోరారు. ప్రకృతి వ్యవసాయ పద్దతులు అవలంబించి, అధిక దిగుబడులు సాధించాలన్నారు. ఈ పంట నమోదు కూడా చేయించుకోవాలని, అధికారుల సూచనలు పరిగణనలోకి తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి, రైతు సేవా కేంద్రం సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ఇ-డార్ నమోదు విధానంపై ప్రత్యేక అవగాహన సదస్సు

## - హాజరైన జిల్లా అదనపు ఎస్పీ ఎం.వెంకటాద్రి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

రోడ్డు ప్రమాద బాధితులకు త్వరితగతిన బీమా పరిహారం అందించేందుకు (ఇ-డార్) నమోదు విధానంపై బుధవారం మదనపల్లె డీపీఓలో కంప్యూటర్ ఆపరేటర్లకు ప్రత్యేక అవగాహన సదస్సు నిర్వహించారు.జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆదేశాల మేరకు అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి హాజరై సిబ్బందికి దిశానిర్దేశం చేశారు.ప్రమాదం జరిగిన వెంటనే వాహనం,బాధితుల వివరాలను ఆన్లైన్ పోర్టల్లో ఎలాంటి జాప్యం లేకుండా వేగంగా నమోదు చేయాలని స్పష్టం చేశారు.అదేవిధంగా ఇ-డార్ విధానంపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు.ఈ కార్యక్రమంలో డి.టి.ఆర్.బి ఇన్స్పెక్టర్ డి.రమేష్ బాబు,ఎన్.ఐ.సి ప్రతినిధి ఎస్.ఖలీల్,జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల కంప్యూటర్ సిబ్బంది పాల్గొన్నారు.





# స్థానిక సంస్థల ఎన్నికలకు పకడ్బందీ ఏర్పాట్లు

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

కాకినాడ, త్వరలో నిర్వహించనున్న గ్రామ పంచాయతీ సర్పంచ్, ఎంపీటీసీ, జడ్పీటీసీ, పురపాలక ఎన్నికలకు జిల్లా యంత్రాంగం పకడ్బందీగా సన్నద్ధం కావాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు ఆదేశించారు. ఎన్నికల ప్రక్రియను పారదర్శకంగా, నిష్పక్షపాతంగా నిర్వహించేందుకు అవసరమైన అన్ని చర్యలను నిర్దేశిత గడువులో పూర్తి చేయాలని సూచించారు.అమరావతి నుంచి జిల్లా కలెక్టర్లతో బుధవారం నిర్వహించిన వీడియో కాన్ఫరెన్స్లో రాష్ట్ర ఎన్నికల అధికారి అనిల్ చంద్ర పునీత, రాష్ట్ర ఎన్నికల సంఘం కార్యదర్శి డా. ఏ. మల్లికార్జున, మున్సిపల్ అడ్మినిస్ట్రేషన్ కమిషనరేట్ డైరెక్టర్ పి. సంపత్ కుమార్ ఎన్నికల సన్నద్ధతపై దిశానిర్దేశం చేశారు.ఓటర్ల జాబితాల రూపకల్పన, పోలింగ్ కేంద్రాల గుర్తింపు, వాటి తనిఖీ, అవసరమైన మౌలిక వసతుల కల్పన తదితర అంశాలపై అధికారులు ప్రత్యేక దృష్టి సారించాలని సూచించారు. ప్రతి కార్యక్రమానికి కాలపరిమితితో కూడిన కార్యాచరణ రూపొందించి, నిర్ణీత గడువులో పూర్తి చేయాలని ఆదేశించారు.
పోలింగ్ కేంద్రాల్లో ఓటర్లకు, ఎన్నికల సిబ్బందికి అవసరమైన సౌకర్యాలు అందుబాటులో ఉండేలా ముందస్తు చర్యలు చేపట్టాలని పేర్కొన్నారు. ఎన్నికల నిర్వహణలో ఎలాంటి లోపాలకు తావులేకుండా సంబంధిత శాఖల అధికారులు సమన్వయంతో పనిచేయాలని రాష్ట్ర ఎన్నికల అధికారులు స్పష్టం చేశారు.



# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు.. కూటమి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

## చంద్రబాబు హామీని నిలబెట్టుకున్నారని పురం రామమూర్తి హర్షం

**పీలేరు ప్రజాసీమ:**

స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం నిర్ణయం తీసుకోవడం హర్షణీయమని పీలేరు వ్యవసాయ మార్కెట్ యార్డు చైర్మన్ పురం రామమూర్తి అన్నారు. బీసీలకు సామాజిక న్యాయం అందించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం చారిత్రాత్మకమని పేర్కొన్నారు.పీలేరు పట్టణంలోని మార్కెట్ యార్డు ఆవరణలో బుధవారం బీసీ సంఘాల నాయకులతో సమావేశం నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన పురం రామమూర్తి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో తెలుగుదేశం పార్టీ జాతీయ అధ్యక్షుడు, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా 34 శాతం రిజర్వేషన్ల నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు.బీసీల అభ్యున్నతే లక్ష్యంగా ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్, మంత్రి నారా లోకేష్ సహకారంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని అన్నారు. స్థానిక సంస్థల్లో బీసీలకు ఎక్కువ ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా రాజకీయంగా, సామాజికంగా వారికి మరిన్ని అవకాశాలు లభిస్తాయని పేర్కొన్నారు.రాష్ట్రంలో బీసీలకు అత్యధిక ప్రాధాన్యత కల్పిస్తున్న ఘనత చంద్రబాబు నాయుడు, పవన్ కళ్యాణ్, నారా లోకేష్లకే దక్కుతుందని పురం రామమూర్తి అన్నారు. ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీల భవిష్యత్ తరాలకు ఎంతో ఉపయోగకరంగా ఉంటుందని తెలిపారు.ఈ కార్యక్రమంలో బీసీ నాయకులు పుల్లయ్య, టీడీపీ పీలేరు నియోజకవర్గ బీసీ అధ్యక్షుడు వసంతల రాజా, పీలేరు మండల మహిళా అధ్యక్షురాలు పురం రెడ్డమ్మ, హితీష్, రమాదేవి, వనజ, లక్ష్మీకాంతమ్మ, అప్పస్వామి, మొహమ్మద్ పీర్, బాబు, మార్కెట్ డైరెక్టర్ గోళ్ల కిషోర్ నాయుడు, రెడ్డి ముని, క్రాంతి, ఖాదర్ హుస్సేన్, భాస్కర, శ్రీనివాసులు తదితరులు పాల్గొన్నారు



# మిట్స్‌లో పీహెచ్‌డీ పరిశోధకులకు ఓరియెంటేషన్ ప్రోగ్రాం






## - జేఎన్టీయుఎ అకాడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్ ఎస్.వి.సత్యనారాయణ

**మదనపల్లె (ప్రజా సీమ) :**

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో జూలై 2026 సెషన్‌కు సంబంధించి నూతనంగా చేరిన పీహెచ్‌డీ పరిశోధకుల కోసం బుధవారం ఓరియంటేషన్ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా జేఎన్టీయూ అనంతపురం అకడమిక్ అండ్ ప్లానింగ్ డైరెక్టర్,కెమికల్ ఇంజినీరింగ్ ప్రొఫెసర్ ఎస్.వి .సత్యనారాయణ హాజరై జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మిట్స్ కళాశాల నుంచి డీమ్డ్ టు బి యూనివర్సిటీగా ఎదిగిన తీరు అభినందనీయమన్నారు. పీహెచ్‌డీ అనేది కేవలం డిగ్రీ కోసం కాకుండా సమాజ సమస్యలకు పరిష్కారాలు చూపేందుకు,సవాళ్లను ఎదుర్కొనేందుకు,కొత్త విషయాలను అన్వేషించేందుకు ,సమాజానికి సేవ చేసేందుకు ఉపయోగ పడాలని సూచించారు. ఎక్సలెన్స్‌కు డీఎన్ఏ పరిశోధనే అని పేర్కొంటూ, పరిశోధకులు విమర్శనాత్మక ఆలోచనా విధానం, సమస్యలను విశ్లేషించే సామర్థ్యం, వాస్తవాలను పరిశీలించే నైపుణ్యాలను పెంపొందించు కోవాలని తెలిపారు. పరిశోధన అంశాన్ని ఎంచుకునేటప్పుడు ముందుగా సాంకేతికతను నిర్ణయించుకుని సమస్యను వెతకడం కాకుండా,ముందుగా సమాజంలో ఉన్న అసలు సమస్యను గుర్తించి,దాని పరిష్కారానికి అవసరమైన సాంకేతికతను ఉపయోగించాలని సూచించారు.ప్రస్తుతం అందుబాటులో ఉన్న ఏ.ఐ,చాట్ జిపిటి వంటి సాధనాలను పరిశోధనలో సహాయంగా మాత్రమే ఉపయోగించు కోవాలని,ఏ.ఐ మీ అసిస్టెంట్‌గా ఉండాలి,మీ మెదడుగా కాదన్నారు.పరిశోధన పత్రాలను లోతుగా అధ్యయనం చేసి వాటిలోని సమస్యలను గుర్తించి,వాటికి పరిష్కారాలను అన్వేషించాలని సూచించారు.ప్లేజరిజం,డేటా మానిప్యులేషన్,పరిశోధనా ఫలితాలను తప్పుడు విధంగా పునర్వినియోగం చేయడం వంటి అనైతిక చర్యలకు దూరంగా ఉండాలని,పరిశోధన నైతికతను తప్పనిసరిగా పాటించాలని తెలిపారు.ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సి.యువరాజ్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్, డైరెక్టర్- అడ్మిషన్స్ డాక్టర్ దీపాంకర్ రాయ్,అడ్వైజర్ (ఆర్ అండ్ డి) డాక్టర్ తులసీరామ్ నాయుడు ,అసోసియేట్ డీన్ (ఆర్ అండ్ డి) పీహెచ్‌డీ ప్రోగ్రామ్స్ డాక్టర్ ఎన్.నంద కుమార్ రెడ్డి,విభాగాధిపతులు మరియు పీహెచ్‌డీ విద్యార్థులు పాల్గొన్నారు.

# కుటుంబానికి సంబంధించిన ఓట్లన్నీ ఒకే బూతులో వచ్చేలా చర్యలు తీసుకోండి;

## తల్లెం భరత్ కుమార్ రెడ్డి






**రైల్వే కోడూరు (ప్రజా సీమ)**

బుధవారం రైల్వే కోడూరు తాసిల్దార్ కార్యాలయం నందు జరిగిన అఖిలపక్ష సమావేశంలో ఈఆర్ఓ శోభన్ బాబు మరియు తాహసిల్దార్ అమర్నాథ్ తో కలిసి రాయలసీమ బూత్ కమిటీ అధ్యక్షులు తల్లెం భరత్ కుమార్ రెడ్డి ఎస్ ఐ ఆర్ కు సంబంధించిన అఖిలపక్ష మీటింగ్లో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రైల్వే కోడూరు నియోజకవర్గం లో 1,80017 ఓట్లకు గాను 269 బూత్ లలో సుమారు 39,465 నోటీసులు ఓటర్లకు ఇచ్చారని, ఈరోజుటి వరకు 24, 610 నోటీసులు ఇవ్వడం జరిగింది, ఇంకా 14,855 నోటీసులు త్వరగా ఇవ్వవలసిందిగా , ఇచ్చి ఓటర్లకు వాళ్లకు స్లాట్లు ఏర్పాటు చేసి, అందుబాటులో లేని ఓటర్లకు వర్చువల్ గా వీడియో రూపంలో అవకాశం కల్పించాలని కోరారు, తల్లెం భరత్ కుమార్ రెడ్డి మాట్లాడారు, అంతేకాకుండా ఒక కుటుంబానికి సంబంధించిన ఓట్లు ఒకే బూత్ లో వచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని కోరినారు, పట్టణ కన్వీనర్ సిహెచ్ రమేష్ మాట్లాడుతూ బూత్ లలో అందుబాటులో ఉన్న ఓటర్లకి జత చేయాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో వైయస్సార్సీపి నియోజకవర్గ బూత్ కమిటీ అధ్యక్షులు తిప్పన నాగభూషణం, రంగనాయకులపేట బూతు ఇంచార్జ్ రత్తయ్య, గంధం చంద్రశేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# గొల్లప్రోలులో అట్టహాసంగా 'ఇంటింటికీ తెలుగుదేశంకార్యక్రమం.





## 48, 49 బూత్‌లలో విస్తృతంగా పర్యటించిన టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు

## -అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా ప్రచారంలో పాల్గొన్న నేత.. కార్యకర్తల్లో ఉత్సాహం

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

ప్రభుత్వ రెండేళ్ల పాలన, 'సూపర్-6' పథకాలపై ఇంటింటికీ ప్రచారంగొల్లప్రోలు పట్టణంలో తెలుగుదేశం పార్టీ ఆధ్వర్యంలో 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమం జోరుగా కొనసాగుతోంది. కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలన పూర్తి చేసుకున్న సందర్భంగా రాష్ట్ర పార్టీ పిలుపు మేరకు నిర్వహిస్తున్న ఈ కార్యక్రమంలో భాగంగా బుధవారం 48, 49 పోలింగ్ బూత్‌ల పరిధిలోని పలు వార్డుల్లో టీడీపీ పట్టణ అధ్యక్షుడు గుండ్ర సుబ్బారావు నేతృత్వంలో నాయకులు, కార్యకర్తలు విస్తృతంగా పర్యటించారు.

**అనారోగ్యాన్ని లెక్కచేయని సుబ్బారావు**

గత కొన్ని రోజులుగా ఆరోగ్యం సహకరించకపోయినా పార్టీ కార్యక్రమంపై ఉన్న నిబద్ధతతో గుండ్ర సుబ్బారావు స్వయంగా ప్రచారంలో పాల్గొన్నారు. వార్డుల్లో ఇంటింటికీ తిరుగుతూ ప్రజలను కలుసుకున్నారు. అనారోగ్యాన్ని సైతం లెక్కచేయకుండా కార్యక్రమంలో పాల్గొనడంతో పార్టీ శ్రేణుల్లో ఉత్సాహం నెలకొంది.ఈ సందర్భంగా సుబ్బారావు మాట్లాడుతూ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నేతృత్వంలోని కూటమి ప్రభుత్వం రెండేళ్ల పాలనలో అభివృద్ధి, సంక్షేమానికి పెద్దపీట వేసిందన్నారు. ప్రభుత్వ విజయాలను ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు రాష్ట్రవ్యాప్తంగా 45 రోజుల పాటు 'ఇంటింటికీ తెలుగుదేశం' కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 'సూపర్-6' హామీల అమలు, మహిళలు, రైతులు, యువత, వృద్ధులకు అందుతున్న సంక్షేమ పథకాల వివరాలను కరపత్రాల ద్వారా ప్రజలకు వివరించారు. లబ్ధిదారులతో నేరుగా మాట్లాడి పథకాల అమలు తీరును అడిగి తెలుసుకున్నారు. స్థానికంగా ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను కూడా తెలుసుకుని, వాటిని సంబంధిత అధికారుల దృష్టికి తీసుకెళ్లి పరిష్కారానికి కృషి చేస్తామని హామీ ఇచ్చారు.

**ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు**

కార్యక్రమం అనంతరం గుండ్ర సుబ్బారావు గొల్లప్రోలు శివాలయ మాన్యంలో కొలువైన శ్రీ ఆంజనేయస్వామిని దర్శించుకున్నారు. స్వామివారికి ప్రత్యేక పూజలు, అర్చనలు నిర్వహించారు. అనంతరం ఆలయానికి వచ్చిన భక్తులు, స్థానికులకు స్వహస్తాలతో ప్రసాద వితరణ చేశారు. ఆలయ కమిటీ సభ్యులు ఆయనకు ఘనస్వాగతం పలికి ఆలయంలోకి ఆహ్వానించారు.ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు, బూత్ కన్వీనర్లు, కార్యకర్తలు, తెలుగు తమ్ముళ్లు తదితరులు పాల్గొన్నారు.

ప్రజాసీమ

# ప్రతిష్ఠాత్మక "బెస్ట్ ఎగ్జిక్యూటివ్ ఇంజనీర్ ఐడీసీ ప్రతిభా పురస్కారం"

## అందుకున్న చంద్రశేఖర్ రెడ్డికి ఘన సత్కారం

**పీలేరు ప్రజాసీమ :**

80వ స్వాతంత్ర్య దినోత్సవ వేడుకలను పురస్కరించుకుని ప్రతిష్ఠాత్మకమైన "ఉత్తమ కార్యనిర్వహణ ఇంజనీర్ – ఐడీసీ ప్రతిభా పురస్కారం" అందుకున్న పీలేరు ఆపరేషన్ డివిజన్ కార్యనిర్వహణ ఇంజనీర్ వై. చంద్రశేఖర్ రెడ్డిని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించారు.విద్యుత్ శాఖలో ఉత్తమ సేవలు అందిస్తూ, విధి నిర్వహణలో ప్రతిభను కనబరిచినందుకు వై. చంద్రశేఖర్ రెడ్డికి ఈ ప్రతిష్ఠాత్మక ఉత్తమ కార్యనిర్వహణ ఇంజనీర్ -- ఐడీసీ ప్రతిభా పురస్కారం లభించింది. ఈ పురస్కారం అందుకున్న సందర్భంగా పీలేరు ఆపరేషన్ డివిజన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ ప్రతినిధులు ఆయనను అభినందిస్తూ ప్రత్యేక సన్మాన కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా అసోసియేషన్ సభ్యులు శాలువాతో శ్రీ చంద్రశేఖర్ రెడ్డిని ఘనంగా సత్కరించి, పుష్పగుచ్ఛం అందజేశారు. ఆయన సేవలను కొనియాడుతూ అభినందనలు తెలిపారు. విద్యుత్ శాఖలో వినియోగదారులకు మెరుగైన సేవలు అందించడంతో పాటు, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ విద్యుత్ సరఫరాలో ఎదురయ్యే సమస్యలను పరిష్కరించడంలో ఆయన చూపుతున్న చొరవ అభినందనీయమని పేర్కొన్నారు. విద్యుత్ రంగంలో ఉత్తమ పనితీరుకు గుర్తింపుగా లభించిన ఈ ప్రతిష్ఠాత్మక పురస్కారం పీలేరు ఆపరేషన్ డివిజన్‌కు గర్వకారణమని అసోసియేషన్ ప్రతినిధులు తెలిపారు. చంద్రశేఖర్ రెడ్డి భవిష్యత్తులో



కూడా ఇదే విధంగా ప్రజలకు, విద్యుత్ శాఖకు మరింత మెరుగైన సేవలు అందిస్తూ మరిన్ని పురస్కారాలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఈ సత్కార కార్యక్రమంలో ఎస్సీ, ఎస్టీ అసోసియేషన్ నాయకులు, సభ్యులు, విద్యుత్ శాఖ సిబ్బంది తదితరులు పాల్గొని ఉత్తమ కార్యనిర్వహణ ఇంజనీర్ వై. చంద్రశేఖర్ రెడ్డికి సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు.

# హామీలు అమలు చేయాలి.. అభివృద్ధి చూపాలి

### కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో నిరసన.. కూటమి ప్రభుత్వంపై బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి విమర్శలు

**వాయల్పాడు ప్రజాసీమ :**

ఎన్నికల సమయంలో ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని పీలేరు నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్‌చార్జి బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి విమర్శించారు. ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో, పీలేరు నియోజకవర్గంలో ఇప్పటివరకు జరిగిన అభివృద్ధి ఏమిటో ప్రభుత్వం ప్రజలకు స్పష్టంగా వివరించాలని డిమాండ్ చేశారు.బుధవారం వాయల్పాడు పాత బస్టాండ్ వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో "హామీలు ఎక్కడ? పీలేరు నియోజకవర్గంలో అభివృద్ధి ఎక్కడ?" అనే నినాదంతో నిరసన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో రైతులు, యువత, మహిళలు, విద్యార్థులు, సామాన్య ప్రజలకు అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి వచ్చిన కూటమి ప్రభుత్వం వాటి అమలుపై ప్రజలకు సమాధానం చెప్పాల్సిన బాధ్యత ఉందన్నారు.ప్రభుత్వం ఇచ్చిన హామీల్లో ఎన్ని అమలు చేశారో, పీలేరు నియోజకవర్గానికి కొత్తగా ఎలాంటి అభివృద్ధి కార్యక్రమాలు తీసుకొచ్చారో ప్రజలకు వివరించాలని కోరారు. అలాగే నియోజకవర్గంలో ఎన్ని కొత్త ఉద్యోగాలు కల్పించారో వెల్లడించాలని డిమాండ్ చేశారు. రైతులు ఎదుర్కొంటున్న సమస్యలు, యువతకు ఉపాధి అవకాశాలు, మహిళల సంక్షేమం, విద్యార్థుల సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం తీసుకున్న చర్యలను ప్రజలకు తెలియజేయాలన్నారు.

పీలేరు నియోజకవర్గంలో రహదారులు, సాగునీరు, తాగునీరు, వైద్యం, విద్య, ఉపాధి, వ్యవసాయ రంగాల అభివృద్ధిపై



ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించాల్సిన అవసరం ఉందని బాలిరెడ్డి పేర్కొన్నారు. కేవలం ప్రకటనలు, హామీలతో ప్రజలను మభ్యపెట్టకుండా, అభివృద్ధి పనులకు అవసరమైన నిధులు, చేపట్టబోయే పనులు, వాటి పూర్తికి నిర్దిష్ట గడువులతో కూడిన సమగ్ర అభివృద్ధి ప్రణాళికను ప్రభుత్వం ప్రకటించాలని డిమాండ్ చేశారు.ప్రజలకు ఇచ్చిన ప్రతి హామీకి ప్రభుత్వం లెక్క చెప్పే వరకు కాంగ్రెస్ పార్టీ ప్రజల తరపున ప్రశ్నిస్తూనే ఉంటుందని బాలిరెడ్డి సోమశేఖర్ రెడ్డి స్పష్టం చేశారు. పీలేరు నియోజకవర్గ సమగ్ర అభివృద్ధి కోసం అవసరమైన ప్రజా పోరాటాలను నిరంతరం కొనసాగిస్తామని తెలిపారు.

ఈ నిరసన కార్యక్రమంలో కిసాన్ రాష్ట్ర అధ్యక్షుడు సింగం రామకృష్ణ రెడ్డి, కలికిరి మండల అధ్యక్షుడు షేక్ సయ్యద్ భాష, మైనారిటీ ఉపాధ్యక్షుడు ఎస్.కె. భాష, మల్లిక, మంగునాయక్, ఆదినారాయణ తదితర కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# నిరుద్యోగులను నిండా ముంచిన కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు

### - రెండు కోట్ల ఉద్యోగాల హామీకి ఎగనామం పెట్టిన బీజేపీ
### - మదనపల్లె కలెక్టర్ కార్యాలయం ఎదుట ఏఐవైఎఫ్ నిరసన

**మదనపల్లె (ప్రజా సీమ) :**

నిరుద్యోగుల సమస్యలను కేంద్ర,రాష్ట్ర ప్రభుత్వాలు పరిష్కరించాలని కోరుతూ ఏఐవైఎఫ్ (అఖిల భారత యువజన సమాఖ్య) ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఎదుట బుధవారం ఆందోళన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ఏఐవైఎఫ్ జిల్లా అధ్యక్ష,కార్యదర్శులు విజయన్,జక్కల వెంకటేష్ లు మాట్లాడుతూ కేంద్రంలోని బీజేపీ ప్రభుత్వం ఏడాదికి రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామని ఎన్నికలలో హామీ ఇచ్చి,అధికారంలోకి వచ్చిన తర్వాత నిరుద్యోగులకందరికి మొండిచేయి చూపిందన్నారు.అదేవిధంగా రాష్ట్రంలోని కూటమి ప్రభుత్వం కూడా నిరుద్యోగులకు నెలకు రూ.3 వేల నిరుద్యోగ భృతి ఇస్తామని,వాలంటరీ వ్యవస్థను కొనసాగించి,వారికి నెలకు 10 వేలు ఇస్తామని హామీ ఇచ్చి,తదనంతరం మాట మార్చిందన్నారు.ప్రతి ఏడాదీ జాబ్ క్యాలెండర్ విడుదల చేసి 4 లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పిస్తామని చెప్పి,ఇప్పుడు అరకొరగా పోస్టుల భర్తీ చేసి చేతులు దులుపుకునే ప్రయత్నం చేస్తోందని విమర్శించారు.ప్రభుత్వ శాఖల్లో ఖాళీగా ఉన్న పోస్టులను భర్తీ కోసం నోటిఫికేషన్ విడుదల చేయాలని డిమాండ్ చేశారు.అంతేగాకుండా పరీక్షల్లో పేపర్ లీకేజిలు,అవకతవకలను అరికట్టి,నీట్ పరీక్షను రాష్ట్రాల వారీగా నిర్వహించే విదానాన్ని అమలు చేయాలని,పీపీపీ విదానాన్ని రద్దుచేసి,మెడికల్ కాలేజీలను అనుబంధంగా వున్న ఆసుపత్రులను ప్రభుత్వ ఆధీనంలోనే నిర్వహించాలన్నారు. జిల్లాలో పారిశ్రామిక రంగాలను నెలకొల్పి,4 లక్షలకు పైగా వున్న స్థానిక యువతీ,యువకులకు ఉపాధి అవకాశాలు




కల్పించే విధంగా ప్రభుత్వాలు ఆలోచించాలన్నారు.ధర్నా అనంతరం దిమాండ్లతో కూడిన వినతి పత్రాన్ని కలెక్టరుకి అందించారు.ఈ కార్యక్రమంలో మాధవ్ ,మున్నీర్ బాష,రమేష్,కిరణ్, మధు,వెంకట్,సాయి,అమ్ములు తదితరులు పాల్గొన్నారు.

# బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కూటమి ప్రభుత్వ చారిత్రాత్మక నిర్ణయం

### చంద్రబాబు హామీని నిలబెట్టుకున్నారు: జాతీయ చేనేత అధికార ప్రతినిధి సాపల సూరి

**పీలేరు ప్రజాసీమ:**



స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు కూటమి ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం చారిత్రాత్మకమని జాతీయ చేనేత అధికార ప్రతినిధి సాపల సూరి హర్షం వ్యక్తం చేశారు.బీసీలకు రాజకీయంగా, సామాజికంగా మరింత ప్రాతినిధ్యం కల్పించే దిశగా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం బీసీల అభ్యున్నతికి ఎంతో దోహదపడుతుందని ఆయన పేర్కొన్నారు.పీలేరు పట్టణంలో బుధవారం నిర్వహించిన సమావేశంలో సాపల సూరి మాట్లాడుతూ.. ఎన్నికల సమయంలో ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా 34 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు నిర్ణయం తీసుకోవడం అభినందనీయమన్నారు .బీసీలకు సామాజిక న్యాయం అందించాలనే సంకల్పంతో కూటమి ప్రభుత్వం ముందుకు సాగుతోందని తెలిపారు.స్థానిక సంస్థల్లో బీసీలకు అధిక ప్రాతినిధ్యం కల్పించడం ద్వారా గ్రామస్థాయి నుంచి రాజకీయ అవకాశాలు మరింత పెరుగుతాయని అన్నారు. బీసీల అభ్యున్నతికి ప్రభుత్వం తీసుకుంటున్న నిర్ణయాలు భవిష్యత్ తరాలకు కూడా ప్రయోజనం చేకూర్చేలా ఉన్నాయని పేర్కొన్నారు.బీసీలకు 34 శాతం రిజర్వేషన్లు కల్పించాలనే నిర్ణయం కూటమి ప్రభుత్వ బీసీ సంక్షేమానికి నిదర్శనమని సాపల సూరి అన్నారు. బీసీలకు ఇచ్చిన హామీని అమలు చేసే దిశగా కీలక నిర్ణయం తీసుకున్న ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడికి బీసీ వర్గాల తరపున కృతజ్ఞతలు తెలిపారు. బీసీలకు రాజకీయ, సామాజిక ప్రాతినిధ్యం పెంచడంలో ఈ నిర్ణయం కీలక మలుపుగా నిలుస్తుందని ఆయన పేర్కొన్నారు.

# నంది పాడు గ్రామం లో పొలం పిలుస్తోంది.కార్యక్రమం..!!

**ఖాజీపేట, (ప్రజా సీమ )**

ఖాజీపేట మండలం నంది పాడు గ్రామం లో పొలం పిలుస్తోంది. కార్యక్రమం వ్యవసాయ శాఖ ఆధ్వర్యం లో నిర్వహించారు.ఈ కార్యక్రమం కు ముఖ్య అతిథి గా కడప డివిజన్, ఏ డి ఏ, (గూణూా) శ్రీమతి లక్ష్మీ మాధవి హాజరయ్యారు. రైతుల ఐడి ,మరియు రైతు విశిష్ట ఆధారిత గుర్తింపు సంఖ్య,ప్రతి రైతు రిజిస్ట్రేషన్ తమ రైతు సేవా కేంద్రంలోచేయించుకోవాలని తెలిపారు.అలాగే రైతులే స్వయంగా స్కానర్ కోడ్ ద్వారా తమ వివరాలు పొందు పరుచుకుని రిజిస్ట్రేషన్ చేసుకొనే సౌకర్యం కూడా ఉందని తెలిపారు. పంట బీమా, నష్ట పరిహారం, పంట మద్దతు ధర, ఎరువుల కొనుగోలు, ఈ పంట మరియు వ్యవసాయ శాఖ వారి స్కీమ్స్ రైతు లకు వర్తించాలంటే రైతులు తమ పంట నమోదు చేసుకోవాలనిసూచించారు. అలాగే రైతులు తమకు తెలిసిన వారు మరియు దూర ప్రాంతాల్లో ఉన్న వారికి కూడా తెలియచేసి ఈ రిజిస్ట్రేషన్ అందరూ చేయించు కోవలసినదిగా కోరారు.ఈ కార్యక్రమంలో ఖాజీపేట, మండల వ్యవసాయ అధికారి నాగార్చన ఏఈఓ, (గూజుూ,)మరియు రైతులు పాల్గొన్నారు.



# అక్రమంగా సారాయి తరలిస్తున్న వ్యక్తి అరెస్ట్.. 20 లీటర్ల సారాయి, ఖుఖీ బైక్ స్వాధీనం..

**కలకడ ప్రజా సీమ :**

అక్రమంగా సారాయి తయారు చేసి తరలిస్తున్న వ్యక్తిని కలకడ పోలీసులు అరెస్ట్ చేశారు.పోలీసులు తెలిపిన వివరాల మేరకు.. కలకడ పోలీస్‌స్టేషన్ పరిధిలోని కోన గ్రామ పంచాయతీ, తిప్పిగారిపల్లి--గంగిరెడ్డిగారిపల్లి గ్రామాల మధ్య ఉన్న మట్టి రహదారి సమీపంలోని కొండ ప్రాంతంలో అక్రమంగా సారాయి తయారు చేసి తరలిస్తున్నట్లు పోలీసులకు విశ్వసనీయ సమాచారం అందింది.ఈ సమాచారం మేరకు పోలీసులు శుక్రవారం ఉదయం 8 గంటల సమయంలో తనిఖీలు నిర్వహించారు. ఈ సందర్భంగా తిప్పిగారిపల్లి గ్రామానికి చెందిన షేక్ సుహేల్ (తండ్రి: షామీర్)ను అదుపులోకి తీసుకున్నారు.అతని వద్ద నుంచి అక్రమంగా తరలిస్తున్న 20 లీటర్ల సారాయితో పాటు ఖువీ మోటార్ సైకిల్‌ను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు.అనంతరం నిందితుడిపై చట్ట ప్రకారం కేసు నమోదు చేసి అరెస్ట్ చేశారు.రిమాండ్ నిమిత్తం వాయల్పాడు కోర్టుకు తరలించినట్లు పోలీసులు తెలిపారు.అక్రమంగా సారాయి తయారీ, రవాణా, విక్రయాలకు పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠిన చర్యలు తీసుకుంటామని కలకడ పోలీసులు హెచ్చరించారు.



# క్వాంటం కంప్యూటింగ్ లో విశేష ప్రతిభ

### - ట్రిపుల్ ఐటీ విధ్యార్థికి సిఎంచే సన్మానం

**వేంపల్లె ప్రజాసీమ:**



ఆర్జీయూకేటి పరిధిలోని ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీకి చెందిన విధ్యార్థి క్వాంటం కంప్యూటింగ్ సర్టిఫికేషన్ ప్రోగ్రాం లో విశేష ప్రతిభ కనబరిచినట్లు డైరెక్టర్ ఆచార్య జీ.విజయ ప్రకాష్ వెల్లడించారు. జాతీయ స్థాయిలో సాధించిన ఈ ఘనత, ఆర్కేవ్యాలి గౌరవాన్ని, ప్రతిష్టతను తీసుకువచ్చిందని తెలిపారు. దీంతో ఏపి సిఎం చంద్రబాబు చేతుల మీదుగా ఆ విధ్యార్థి సివిఎస్ మహేంద్రకు సన్మానం లభించడం ట్రిపుల్ ఐటీకీ గర్వకారణం అన్నారు. క్వాంటం కంప్యూటింగ్, టెక్నాలజీస్, కమ్యూనికేషన్ వంటి భవిష్యత్ సాంకేతిక రంగాల్లో విధ్యార్థులకు జ్ఞానం, నైపుణ్యాలను పెంపొందించేందుకు ఆర్కేవ్యాలి ట్రిపుల్ ఐటీ చేస్తున్న కృషి ప్రతిబింబంగా నిలుస్తోందని అభిప్రాయపడ్డారు. ఆ విధార్థి సాధించిన ప్రతిభ పట్ల డైరెక్టర్ తో పాటు పరిపాలన అధికారి డా.రవికుమార్, అకాడమీక్ డీన్ రమేష్ కైలాస్, క్వాంటం టెక్నాలజీ కోఆర్డినేటర్ భాస్కరయ్య తదితర బృందం హర్షించి అభినందించారు. మరిన్ని విజయాలు సొంతం చేసుకుని సాంకేతిక రంగాల్లో మరింత అభ్యసిస్తూ పరిశోధన, ఆవిష్కరణల దిశగా అడుగులు వేయాలని ప్రోత్సాహించారు.



# యోగా సాధనతో సంపూర్ణ ఆరోగ్యం సాధ్యం

### - ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ

**వేంపల్లె ప్రజాసీమ:**

యోగా సాధన ద్వారా సంపూర్ణ ఆరోగ్యం సాధ్యమని స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ వెల్లడించారు. బుధవారం జిల్లా యోగా స్పోర్ట్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో ఆ కళాశాల ప్రాంగణ ప్రాంతంలో జిల్లాస్థాయి యోగా పోటిలు నిర్వహించారు. ఈ పోటిల్లో జిల్లా నలుమూలల నుంచి క్రీడాకారులు పాల్గొన్నారు. కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ, రాయలసీమ యోగా స్పోర్ట్స్ ఇంచార్జీ మనోహర్ రెడ్డి, అధ్యక్షుడు మారం శ్రీకాంత్ రటటడ్డి, కార్యదర్శి తేజేంద్ర, కమీటీ సభ్యులు శ్రీరాములు రెడ్డి, వడ్డారపు రాజు లు విజేతలకు బహుమతులు అందజేశారు. జిల్లాస్థాయిలో ఎంపికైన విధ్యార్థులు ఈనెల 29, 30 తేదిల్లో విశాఖలో జరిగే రాష్ట్రస్థాయి పోటిల్లో పాల్గొననున్నారు.




# వివాహ వేడుకలకు హాజరైన శ్రీరామ్ చినబాబు

### - నూతన వధూవరులకు ఆశీర్వాదం

**మదనపల్లె (ప్రజా సీమ) :**



మదనపల్లె పట్టణంలో మంగళవారం టీటీడీ కల్యాణ మండపం,ఎస్.ఆర్ గార్డెన్స్,ఎన్.జే. ఆర్ ఫంక్షన్ హాల్,ఆర్.కన్వెన్షన్ హాల్స్ నందు జరిగిన పలు వివాహ శుభకార్యాలకి తెలుగు యువత రాష్ట్ర అధ్యక్షులు శ్రీరామ్ చినబాబు హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు.మూడుముళ్ల బంధంతో ఏకమవుతున్న నూతన దంపతులకు సుఖసంతోషాలు,ఆయురారోగ్యాలు,ఐశ్వర్యం కలగాలని ఆకాంక్షించారు. ఇందులో భాగంగా వివాహానికి హాజరైన ప్రజలను ఆయన ఆప్యాయంగా పలకరించారు.ఈ కార్యక్రమంలో తెలుగు యువత నాయకులు హేమంత్,బీజేపీ యువ నాయకులు శ్రీకాంత్,శివ,లోకేష్ రెడ్డి,సూర్యతోపాటు కూటమి పార్టీల నాయకులు,కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

ప్రజాసేవ

# అనుకున్న సమయానికే స్పిరిట్ విడుదల

## వాయిదా వార్తలను ఖండించిన టీమ్



ప్రభాస్ కథానాయకుడిగా సందీప్‌రెడ్డి వంగా దర్శకత్వంలో రూపొందుతున్న హైఓల్టేజ్ యాక్షన్ థ్రిల్లర్ 'స్పిరిట్' సినిమా వాయిదా పడనుందంటూ కొన్ని రోజులుగా వార్తలు వస్తున్నాయి. తాజాగా వాటిపై టీమ్ స్పందించింది. అనుకున్న మార్చి 5న విడుదల చేయనున్నట్లు ఇటీవల ప్రకటించారు. అయితే అదే సమయానికి సల్మాన్ ఖాన్ - వంశీ పైడిపల్లి కాంబోలో రానున్న సినిమా కూడా ఉండడంతో స్పిరిట్ విడుదల వాయిదా వ డు తుం దం టూ ప్రచారం మొదలైంది. 'స్పిరిట్' షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు కూడా పెండింగ్‌లో ఉన్నాయనేది ఆ వార్తల సారాంశం. తాజాగా వీటిపై టీమ్ లేదు. మేం కచ్చితంగా ప్రణాళిక ప్రకారమే ముందుకు వెళ్తున్నాం. ‘రావడానికి సన్నాహాలు చేస్తున్నాం‘ అని క్లారిటీ ఇచ్చింది. ఈ మూవీలో ప్రసందీప్ చూపించబోతున్నారట. త్రిప్తి దిమ్రి కథానాయిక. బాలీవుడ్ నటుడు వివేక్ ఒబెరాయ్, సీనియర్ నటి కాంచన తదితరులు నటిస్తున్నారు. ప్రపంచ వ్యాప్తంగా తొమ్మిది భాషల్లో ఈ చిత్రాన్ని విడుదల చేయనున్నారు.

## రాకాలో హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్

అగ్ర నటుడు అల్లు అర్జున్ హీరోగా, కోలీవుడ్ డైరెక్టర్ అట్లీ తెరకెక్కిస్తోన్న భారీ బడ్జెట్ మూవీ 'రాకా'. హాలీవుడ్ నటుడు విల్‌స్మిత్ ఈ సినిమాలో ఓ కీలక పాత్ర పోషించనున్నట్లు సమాచారం. ఈ విషయంపై మేకర్స్ గతేడాది నుంచి చర్చలు జరుపుతున్నట్లు తెలుస్తోంది. త్వరలో దీనికి సంబంధించిన షూటింగ్ ప్రారంభం కానుందని సన్నిహిత వర్గాలు తెలిపాయి. అలాగే, షారుక్ ఖాన్ కూడా 'రాకా'లో భాగమేనని టాక్. విల్ స్మిత్, షారుక్, అల్లు అర్జున్ ఒకే ఫ్రేమ్‌లో వస్తే 'రాకా' భారీ సెన్సేషన్ మూవీ కావడం ఖాయమే. అయితే.. దీనిపై ఎలాంటి అధికారిక ప్రకటన లేదు. ఈ సినిమాలో అల్లు అర్జున్‌కు జోడీగా దీపికా పదుకొణె నటిస్తోన్న విషయం తెలిసిందే. ఇందులో నలుగురు హీరోయిన్స్ ఉంటారని జోరుగా ప్రచారం జరుగుతోంది. జాన్వీ కపూర్, రష్మిక పేర్లు కూడా ఇటీవల తెరపైకి వచ్చాయి. దీనిపై టీమ్ స్పందించాల్సి ఉంది. ప్రస్తుతం షూటింగ్ శరవేగంగా జరుగుతోంది. ఈ చిత్రాన్ని పలు భాషల్లో 2027లో విడుదల చేయనున్నారు.





## 24న మహాకాళి ఫస్ట్ గ్లింప్స్

పాన్ ఇండియా స్థాయిలో సంచలనాలు సృష్టించిన 'హనుమాన్' చిత్రంతో 'ప్రశాంత్ వర్మ సినిమాటిక్ యూనివర్స్'కు శ్రీకారం చుట్టిన టాలెంటెడ్ డైరెక్టర్ ప్రశాంత్ వర్మ, ఇప్పుడు మరో భారీ విజువల్ వండర్‌కు సిద్ధమయ్యారు. పీవీసీయూ నుంచి వస్తున్న తన తదుపరి భారీ చిత్రం 'మహాకాళి' చిత్రానికి సంబంధించిన అధికారిక ప్రకటనను తాజాగా వెల్లడించారు మేకర్స్. 'ది ఎండ్ బిగిన్స్' అనే శక్తివంతమైన ట్యాగ్‌లైన్‌తో తెరకెక్కుతున్న ఈ సినిమాకు సంబంధించి ఆగస్టు 24న ఫస్ట్ గ్లింప్స్ విడుదల చేయబోతున్నట్లు ప్రశాంత్ వర్మ ప్రకటించాడు. ఇక ఈ చిత్రానికి ప్రశాంత్ వర్మ సృష్టికర్తగా వ్యవహరిస్తుం డగా, పూజ కొల్లూరు దర్శకత్వం వహిస్తున్నారు. ఆర్కే దుగ్గల్ సమర్పణలో రివాజ్ దుగ్గల్ ఈ చిత్రాన్ని ఆర్కేడీ స్టూడియోస్ బ్యానర్‌పై అత్యంత భారీ బడ్జెట్‌తో నిర్మిస్తున్నారు. ఈ చిత్రంలో బాలీవుడ్ ప్రముఖ నటుడు అక్షయ్ ఖన్నా కీలక పాత్రలో నటిస్తుండగా, భూమి శెట్టి ప్రధాన టైటిల్ పాత్రలో కనిపించనున్నారు. వీరితో పాటు శ్రీయారెడ్డి, రోహిత్ సరాఫ్, ఖుష్బూ సుందర్, రాజేష్ బేడి, పోసాని మురళీ శర్మ, నాజర్, రజత్ కపూర్ వంటి ప్రముఖ తారాగణం ఈ చిత్రంలో ముఖ్యమైన పాత్రలు పోషిస్తున్నారు. మైథలాజికల్ సూపర్‌హీరో జోనర్‌లో వస్తున్న ఈ సినిమాపై ప్రేక్షకుల్లో ఇప్పటికే భారీ అంచనాలు నెలకొన్నాయి. సురేశ్ రఘు సినిమాటోగ్రఫీ అందించగా, శ్రీనాగేంద్ర ఆర్ట్ డైరెక్టర్‌గా వ్యవహరిస్తున్నారు. హనుమాన్ సినిమాతో సూపర్‌హీరో కాన్సెప్ట్‌ను పరిచయం చేసిన ప్రశాంత్ వర్మ, 'మహాకాళి'తో ఏ స్థాయి విజువల్ ట్రీట్ ఇస్తారోనని సినీ అభిమానులు ఎంతో ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు.




## ఓటీటీలోకి శ్రీనివాస మంగాపురం

తెలుగు సినీ పరిశ్రమలోకి సూపర్ స్టార్ కృష్ణ మూడో తరానికి చెందిన వారసుడిగా ఘనంగా అడుగుపెట్టారు జయకృష్ణ ఘట్టమనేని. దివంగత నటుడు రమేష్ బాబు తనయుడైన జయకృష్ణ హీరోగా, బాలీవుడ్ సీనియర్ నటి రవీనా టాండన్ కుమార్తె రాషా తడానీ నూతన నాయికగా టాలీవుడ్‌కు పరిచయమైన తాజా చిత్రం 'శ్రీనివాస మంగాపురం'. వైవిధ్యమైన చిత్రాల దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఈ రొమాంటిక్ యాక్షన్ అండ్ రస్టిక్ డ్రామా ఇటీవలే థియేటర్లలో విడుదలై విజయవంతంగా ప్రదర్శించ బడుతోంది. అయితే ఈ సినిమా వచ్చి 20 రోజులు కూడా కాకముందే సినిమా ఓటీటీ అనౌన్స్‌మెంట్‌ను పంచుకున్నారు మేకర్స్. ప్రముఖ ఓటీటీ వేదిక అమెజాన్ ప్రైమ్ వీడియో ద్వారా ఆగస్టు 20 నుంచి స్ట్రీమింగ్ కానున్నట్లు అధికారిక ప్రకటన వెలువడింది. ఈ చిత్రంలో సీనియర్ నటుడు మోహన్ బాబు అత్యంత కీలకమైన పాత్రలో నటించగా, కోలీవుడ్ మ్యూజిక్ సెన్సేషన్ జి.వి. ప్రకాష్ కుమార్ అందించిన సంగీతం సినిమాకు ప్రధాన ఆకర్షణగా నిలిచింది. చందమామ కథలు బ్యానర్‌పై పి. కిరణ్ ఈ చిత్రాన్ని నిర్మించగా, ప్రతిష్టాత్మక వైజయంతి మూవీస్ సంస్థ సమర్పించింది. ఈ సినిమా కథ విషయానికి వస్తే.. తిరుపతి నేపథ్యంతో ఈ కథ సాగుతుంది. నగరంలో అడుగుపెట్టిన యువకుడు శ్రీను (జయకృష్ణ) .. అక్కడి పవర్ ఫుల్ వ్యక్తి పెద్దిరెడ్డి (శ్యామ్) గారాల కూతురు మంగ (రాషా తడాని)ని మొదటి చూపులోనే ఇష్టపడతాడు. ఆమెకు చేరువయ్యే ప్రయత్నంలో ఉండగా, మంగ జీవితానికి సంబంధించి ఒక షాకింగ్ నిజం తెరపైకి వస్తుంది. అసలు ఆ రహస్యాన్ని పెద్దిరెడ్డి ఎందుకు దాచాడు? శ్రీను నేపథ్యం ఏమిటి? మంగతో అతనికి ఉన్న పాత సంబంధం ఏంటి? బళ్లారి ప్రాంతానికి చెందిన వెంకటప్పయ్య (మోహన్ బాబు), లక్ష్మీపతి (అజయ్)ల మధ్య జరిగిన వివాదాలు ఈ కథను ఎలాంటి మలుపులు తిప్పాయి? చివరికి శ్రీను తన ప్రేమను ఎలా గెలుచుకున్నాడు అనేదే ఈ చిత్ర అసలు కథ.




# టాక్సిక్ ..పెద్దల సినిమా మాత్రమే

## పిల్లలు చూడొద్దన్న నటుడు యశ్



సినీ ప్రియులు ఆసక్తిగా ఎదురుచూస్తోన్న చిత్రం 'టాక్సిక్ యశ్ ప్రధానపాత్రలో గీతూ మోహన్ దాస్ దర్శకత్వంలో తెరకెక్కింది. ఈ సినిమా ఆగస్టు 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. తాజాగా ఈ సినిమా గురించి యశ్ మాట్లాడుతూ ఇది కేవలం పెద్దవాళ్ల సినిమా అని స్పష్టం చేశారు. పిల్లలు ఈ సినిమా చూడొద్దు. ఇది పెద్దల కోసం మాత్రమే తీశాం. ఈ విషయాన్ని మరోసారి స్పష్టం చేస్తున్నాను. పెద్దలకు తప్పొప్పులు తెలుసు. వాళ్లు ఈ సినిమా నుంచి ఏం నేర్చుకో వాలో నిర్ణయించుకుంటారు. జీవితంలో ఏం చేయాలి, ఏం చేయకూడదనే విచక్షణ వారికి ఉంటుంది. అందుకే వాళ్ల కోసమే చాలా నిజాయతీగా ఈ చిత్రం రూపొందించాం‘ అని చెప్పారు. ఇందులోని అశ్లీల సన్నివేశాల గురించి యశ్

# వియత్నాం టూర్‌లో సమంత, రాజ్ నిడుమోరు



టాలీవుడ్ స్టార్ నటి సమంత ప్రస్తుతం వియత్నాంలో తన భర్త, ప్రముఖ దర్శక-నిర్మాత రాజ్ నిడిమోరుతో కలిసి బేబీమూన్‌ను ఎంజాయ్ చేస్తున్నారు. త్వరలోనే తాము మొదటి బిడ్డకు స్వాగతం పలకబోతున్న నేపథ్యంలో, ఈ ప్రత్యేకమైన క్షణాలను ఆస్వాదించేందుకు ఈ క్యూట్ కపుల్ వియత్నాం వెకేషన్‌కు వెళ్లారు. అక్కడి సుందరమైన ప్రదేశాలను చుట్టేయడంతో పాటు, పలు రకాల ఫన్ యాక్టివిటీస్‌లో సమంత ఉత్సాహంగా పాల్గొన్నారు. అలాగే అక్కడి ప్రత్యేకమైన స్థానిక ఫుడ్‌ను టేస్ట్ చేస్తూ ఎంజాయ్ చేసిన వీడియోలు, ఫోటోలను ఆమె సోషల్ మీడియా వేదికగా అభిమానులతో పంచుకున్నారు. ప్రస్తుతం ఈ బేబీమూన్ పిక్స్ మరియు వీడియోలు నెట్టింట వైరల్ అవుతుండగా, టాలీవుడ్ ప్రముఖులు, అభిమానులు ఈ దంపతులకు శుభాకాంక్షలు తెలుపుతున్నారు.

Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma